ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్ వనపర్తి
జోగులాంబ నారాయణపేట
బుధవారం 25 జూన్ 2025
పేజీలు : 10







## మాదకద్రవ్యాల నిర్మూలనలో విద్యార్థులు భాగస్వామ్యం కావాలి

మాదకద్రవ్యాల దుర్వినియోగం అక్రమ రవాణా వ్యతిరేక వారోత్సవాలలో భాగంగా మఖ్తల్ విద్యార్థులు,యువత మాదకద్రవ్యాలకు, మత్తు పదార్థాల మహమ్మారికి దూరంగా ఉంటూ, ఉజ్వల భవిష్యత్తు కొరకు బాటలు వేసుకోవాలని, మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ పిలుపునిచ్చారు. మంగళవారం నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణంలోని మహాత్మా జ్యోతిరావ్ పూలే బీసీ గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసిన మత్తు పదార్థాల నిర్మూలన అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు.

## రెవెన్యూ సదస్సులో వనపర్తి జిల్లాలో 8059 దరఖాస్తులు

భూ భారతి చట్టం అమలులో భాగంగ వనపర్తి జిల్లాలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో జిల్లా వ్యాప్తంగా 8059 దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని వాటిలో ఇప్పటికే ఆరు వేలకు పైగా దరఖాస్తులను ఆన్లైన్ లో నమోదు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. మంగళవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి వన మహోత్సవం, ఇందిరమ్మ ఇళ్లు, ఎరువుల నిల్వలు, ఆయిల్ పామ్ సాగు, భూ భారతి, సీజనల్ వ్యాధుల నిర్మూలన పై సమీక్ష నిర్వహించారు.



# వ్యవసాయాన్ని పండగ చేసి రైతును రాజును చేస్తాం

## సిఎం రేవంత్ రెడ్డి






వ్యవసాయాన్ని పండగ చేసి రైతును రాజును చేయడమే తమ లక్ష్యమని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. చెప్పిన మాట ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా కింద 9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలను 70 లక్షల మంది రైతుల ఖాతాలలో జమ చేసిన సందర్భంగా మంగళవారం హైదరాబాదులోని సెక్రటేరియట్ వద్ద నిర్వహించిన రైతు విజయోత్సవ సంబరాలు లో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్రంలోని అన్ని రైతు వేదికల లో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతుల ప్రయోజనార్థం ప్రత్యక్ష ప్రసారం చేయగా మహబూబ్ నగర్ జిల్లా భూత్పూర్ మండలంమద్దిగట్ల రైతు వేదిక లో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి,

# - ప్రశ్నించే గొంతులపై మీ ప్రతాపమా..!!

ఇచ్చిన ఇండ్లు లాక్కోవడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలననా..!
పాలన రెండేళ్లయిన లక్ష ఇండ్లు ఎక్కడ ..?
జర్నలిస్ట్ దీక్షలకు సంపూర్ణ మద్దతు
మాజీ మంత్రి విరసనోల్ల శ్రీనివాస్ గౌడ్




**మహబూబ్ నగర్ జూన్ 24 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** జర్నలిస్టుల జోలికి పోయిన వాళ్ళు ఎవరు బాగుపడినట్లు చరిత్రలో లేదని వాళ్ళు కన్నెర్ర చేస్తే మట్టికొట్టుకు పోతారని, ప్రశ్నించే గొంతుకలపై మీ ప్రతాపమా, మీరు ఇవ్వకపోగా గతంలో ఇచ్చిన ఇండ్లు లాక్కోవడమే మీ కాంగ్రెస్ ప్రభుత్వం పనా అని మాజీ మంత్రి విరసనోల్ల శ్రీనివాస్ గౌడ్ స్థానిక ఎమ్మెల్యే, కాంగ్రెస్ ప్రభుత్వం పై ఫైర్ అయ్యారు. మంగళ వారం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో ఇండ్లు ఇండ్ల స్థలాల సాధన కోసం చేపట్టిన రిలే దీక్షకు మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ సంపూర్ణ మద్దతు పలికారు. ఫెడరేషన్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు వాకిటి అశోక్ కుమార్ అధ్యక్షతన రెండో రోజు కొనసాగుతున్న దీక్షా శిబిరాన్ని మంగళవారం ఆయన సందర్శించారు. ఇక్కడ దీక్షలు చేపట్టిన జర్నలిస్టులు సొంత ఇంటి కల నెరవేర్చుకునేందుకు చేస్తున్న ఉద్యమానికి తన సంపూర్ణ మద్దతు ఉంటుందని ఆయన భరోసా కల్పించారు. ఇప్పటికే గూడు లేక పేదరికంలో మగ్గుతున్న అనేకమంది జర్నలిస్టులలో నలుగురు జర్నలిస్టులు మృత్యువాత పడిన విషయం ఆయన గుర్తు చేశారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో 150 మంది జర్నలిస్టులకు ఇండ్లు మంజూరు చేశామన్నారు. కొన్ని పొరపాట్ల వల్ల కొందరు చెప్పుడు మాటల వల్ల అర్హులైన కొంతమంది జర్నలిస్టులకు ఇల్లు రాని మాట వాస్తవమేనని అన్నారు. ఎక్కడైనా జాబితా తయారు చేసేటప్పుడు చిన్న చిన్న పొరపాట్లు జరుగుతాయని ఆయన తెలిపారు. ఇప్పటివరకు 80 శాతం మందికి ఇండ్లు ఇచ్చామని మిగిలినవి 20 శాతం మందికి ఇచ్చే ప్రక్రియలో ఉండగా తమ ప్రభుత్వం అధికారం కోల్పోయింది అన్నారు. ఇప్పుడున్న ప్రభుత్వం విలేకరులను ఆదుకోవాల్సింది పోయి గత టిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన ఇండ్లను బలవంతంగా తాళాలు వేసి నోటీసులు ఇవ్వడం ఏమిటి అని ప్రశ్నించారు. ఇదివరకే పట్టాలు ఇచ్చి కేటాయించిన ఇండ్లను లాక్కొనే అధికారం ఎవరికి లేదని , దీనిపై న్యాయపోరాటం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ ఎస్పీనీ కలిసి సంబంధిత శాఖ అధికారులపై ఫిర్యాదు చేయాలన్నారు. దీక్షల సందర్భంగా పలువురు ప్రజాసంఘాల నాయకులు జర్నలిస్టులకు మద్దతు పలికారు. పాలమూరు అధ్యయన వేదిక జిల్లా కన్వీనర్ రాఘవాచారి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం నుండి కీలకంగా వ్యవహరిస్తున్న పాత్రికేయులకు నేటికీని ఇండ్లు రాకపోవడం దురదృష్ట కరమన్నారు. పెట్టుబడిదారుల పనులు రోడ్ల మీదకు రాకుండాగానే జరిగిపోతాయి అన్నారు. అదే నిరుపేదల విషయానికొస్తే రోడ్డుపైకి వచ్చి ధర్నాలు దీక్షలు చేయాల్సిన పరిస్థితి ప్రజా ప్రభుత్వం లో నెలకొందన్నారు. రిటైర్డ్ సెంట్రల్ పెన్షనర్ల సంఘం అధ్యక్షులు కేసి వెంకటేశ్వర్లు జర్నలిస్టుల దీక్షలకు మద్దతు పలికారు. టి ఎంఆర్పిఎస్ దక్షిణ తెలంగాణ అధ్యక్షులు మల్లె పోగు శ్రీనివాస్ మాట్లాడుతూ ఎస్వీఎస్ గుట్ట సర్వేనెంబర్ 25 లో జర్నలిస్టులకు కేటాయించిన స్థలం మా తాతదే అని సమాజ సేవ చేస్తున్న జర్నలిస్టుల కోసం అప్పటి మంత్రి శ్రీనివాస్ గౌడ్ చెప్పిన మాట ప్రకారం దారాదత్తం చేశామని తెలిపారు . అయితే స్థానికులకు బడుగు బలహీన వర్గాలకు కాకుండా నలగొండ, వరంగల్, నిజామాబాద్ ఇతర జిల్లాల వారికి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చి స్థానికులకు మొండి చేయి చూపించారని విమర్శించారు. దారిద్ర రేఖ దిగువన నియమ నిబంధనలు దాటి ఉన్నత వర్గాలకు చెందిన వారికి ఇండ్లు కేటాయించారని మండిపడ్డారు. జర్నలిస్టులు చేస్తున్న ధర్నాకు సంపూర్ణ మద్దతు ఇస్తామని తెలిపారు. బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ సాగర్ మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉన్న జర్నలిస్టులు వృత్తిపరంగా అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ జేఏసీ కన్వీనర్ మైత్రి యాదయ్య మాట్లాడుతూ ఇక్కడ జరుగుతున్న దీక్ష పేద జర్నలిస్టుల ఇండ్ల సాధన కోసమే అని గుర్తు చేశారు. ఈ విషయంలో మీకు న్యాయం జరిగేలా మేము ప్రభుత్వంతో మాట్లాడి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. పాలమూరు అభివృద్ధి ఫోరం కన్వీనర్ విశ్వనాథ్ బాండేకర్ మాట్లాడుతూ జర్నలిస్ట్ లు చేస్తున్న దీక్షలకు సంపూర్ణ మద్దతుగా ఉంటామని. కాంగ్రెస్ ప్రభుత్వంతో మీ సమస్యలన్నీ పరిష్కరించే విధంగా కృషి చేస్తామన్నారు. జిల్లా అధ్యక్షులు వాకిటి అశోక్ కుమార్ మాట్లాడుతూ సమస్యలు పరిష్కారం జరిగే వరకు ఉద్యమం కొనసాగుతుందని హెచ్చరించారు. న్యాయం జరగకపోతే న్యాయస్థానానికి ఆశ్రయిస్తామన్నారు. పాలకుల వైఖరి మారాలన్నారు. ఈ సందర్భంగా బీసీ జేఏసీ నేత సారంగి లక్ష్మీకాంత్, బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ సాగర్, పాలమూరు అధ్యయన వేదిక కన్వీనర్ రాఘవాచారి, మైత్రి యాదయ్య, ఎమ్మార్పీఎస్ ఉత్తర తెలంగాణ అధ్యక్షులు మల్లెపోగు శ్రీనివాస్, విశ్వనాథ్ బండేకర్ తదితరులు జర్నలిస్టులకు సంఘీభావని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మహమ్మద్ రఫీ, జాతీయ కౌన్సిల్ సభ్యులు ఉమామహేశ్వరరావు, మొయిజు , ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు పసుపుల శ్రీనివాస్, జర్నలిస్టులు కటిక రవీందర్, రవీందర్, శామ్యూల్ సుందర్ చారి, బాలు, ఎం ఏ అలీమ్, ఎంవి రమణ , ఆర్ కే న్యూస్ శ్రీనివాస్ గౌడ్, వెంకటేష్ గౌడ్, రామ్మోహన్, రామకృష్ణ, వేణుగోపాల్ గౌడ్ , ఆర్టీసీ రిటైర్మెంట్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రాజసింహుడు , రంగినేని మన్మోహన్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రియుడి కోసం తల్లిని చంపిన మైనర్ బాలిక

**హైదరాబాద్ :** హైదరాబాద్ నగరంలోని జీడిమెట్లలో దారుణం జరిగింది. 10వ తరగతి చదువుతున్న బాలిక ప్రియుడితో కలిసి కన్నతల్లిని చంపేసింది.. మానవ సంబంధాలను ప్రశ్నార్థకం చేసిన ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. ప్రేమ వ్యవహారం తెలిసి తల్లి మందలించిందన్న కోపంతో తన ప్రియుడు, అతని తమ్ముడుతో కలిసి కూతురు కన్నతల్లినే చంపేసింది.. జీడిమెట్లలోని ఎన్ఎల్బీ నగర్‌లో ఈ దారుణ ఘటన జరిగింది. 10వ తరగతి చదువుతున్న తేజశ్రీకి.. నల్లగొండకు చెందిన పగిల్ల శివ (19) అనే యువకుడితో 8 నెలల క్రితం ఇన్‌స్టాగ్రామ్‌లో పరిచయం ఏర్పడింది. ఆ పరిచయం కాస్తా ప్రేమకు దారి తీసుకుంది. డీజే ప్లేయర్ అయిన శివ ? తేజశ్రీ ఫోన్లు, మెసేజ్‌లతో ప్రేమలో మునిగిపోయారు. అయితే.. వీరిద్దరి ప్రేమ వ్యవహారం తల్లికి తెలిసింది. ఈ వయసులో ఇది సరైన పద్ధతి కాదని? బాగా చదువుకోవాలని కూతురిని మందలించింది. తమ ప్రేమకు అడ్డుగా ఉన్న తల్లిని చంపేయాలని డిసైడ్ అయింది. ఈ విషయాన్ని ప్రియుడు శివకు చెప్పింది. ఇద్దరూ కలిసి హత్యకు స్కెచ్ వేశారు. అందుకు శివ తన తమ్ముడు పగిల్లా యశ్వంత్(18) సహాయం తీసుకున్నాడు. ఈ క్రమంలో శివ, యశ్వంత్ ఇంటికి రాగా.. తేజశ్రీ కలిసి ముగ్గురూ కలిసి ఒంటరిగా ఉన్న తల్లిని కిరాతకంగా చంపేసారు. స్థానికుల ఫిర్యాదుతో జీడిమెట్ల పోలీసులు కేసు నమోదు చేశారు. ప్రస్తుతం ముగ్గురు నిందితులు పోలీసుల అదుపులో ఉన్నారు.. ఐదు రోజుల క్రితం తేజశ్రీ ప్రియుడితో కలిసి ఇంట్లో నుంచి వెళ్లిపోయింది.. ఈ క్రమంలోనే.. మైనర్ బాలికతో పాటు ఇద్దరు అబ్బాయిలు నిన్న సాయంత్రం ఇంటికి వచ్చి చున్నీతో ఉరివేసి తలపై బాది అంజలిని హత్య చేసినట్లు పోలీసులు తెలిపారు.

## కాంగ్రెస్ ఆధ్వర్యంలో రైతు సంబరాలు

**జడ్చర్ల జూన్ 24 (ప్రజా జ్యోతి)** రైతు భరోసా నిధుల విడుదల 100 శాతం పూర్తవబోతున్న సందర్భంగా పురస్కరించుకొని నియోజకవర్గంలో నీ నవాబుపేట మండలంలోని మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున రైతు సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో టిపిసిసి అధికార ప్రతినిధి జహీర్ అక్తర్, పీసీసీ కో ఆర్డినేటర్ దారా భాస్కర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నీరేటి రాంచంద్రయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ హర లింగం, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు నవాజ్ రెడ్డి, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు రమేష్ గౌడ్ , యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నీలకంఠం, ఎస్సి సెల్ అధ్యక్షులు ప్రేమ్ చంద్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకటేష్ గౌడ్ రవీందర్ రెడ్డి భూపాల్ రెడ్డి, శ్రీహరి , కొల్లూర్ ఖాజా,బోవళ్ల రాజశేఖర్ ,ఆంజనేయులు, ఆర్మేష్, కూచూర్ సురేష్ ,శివ రాములు, నర్సిములు, సత్యం, ఆనంద్, శిర్ప సత్యం, పురుషోత్తం రెడ్డి, భాస్కర్ నాయక్, మాధవులు తదితరులు పాల్గొన్నారు.

## రైతును రాజు చేయడమే ప్రభుత్వ ఏకైక లక్ష్యం

- 9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలు రైతు భరోసాలో జమ
- మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు
- అంబేద్కర్ చౌరస్తాలో రైతు భరోసా సంబరాలు



**నాగర్ కర్నూల్ జూన్ 24 ( ప్రజా జ్యోతి ప్రతినిధి)** తెలంగాణ రాష్ట్రంలోని సబ్బండ కులాల రైతులకు రాజు చేయడమే సంకల్పం తోనే రైతు భరోసా 9 వేల కోట్లు జమ చేయడం జరిగిందని మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు అన్నారు మంగళవారం నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట కేంద్రంలోని అంబేద్కర్ కూడలి వద్ద, తొమ్మిది రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలు నిధులు విడుదల చేయడం ద్వారా సోనియా గాంధీ రాహుల్ గాంధీ సీఎం రేవంత్ రెడ్డి విగ్రహాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి రైతుల పక్షపాతిగా నిలుస్తూ ఇప్పటివరకు ఒక్క కోటి 49 లక్షల 39 వేల 111 ఎకరాలకు రైతు భరోసా అందించిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికి దక్కిందన్నారు. అదేవిధంగా రైతు భరోసా నిధులు విడుదల చేసినందుకు అగ్ర నేతలైన ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ కార్గి, సోనియా గాంధీ రాహుల్ గాంధీ టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మంత్రి వర్గానికి ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు మున్సిపల్ చైర్మన్ తెలిపారు. కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ అంతటి రజిత మల్లేష్ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు

# మాదకద్రవ్యాల నిర్మూలనలో విద్యార్థులు భాగస్వామ్యం కావాలి




- నారాయణపేట జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్




**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి,జూన్ 24 (ప్రజా జ్యోతి):** మాదకద్రవ్యాల దుర్వినియోగం అక్రమ రవాణా వ్యతిరేక వారోత్సవాలలో భాగంగా మక్తల్ విద్యార్థులు,యువత మాదకద్రవ్యాలకు, మత్తు పదార్థాల మహమ్మారికి దూరంగా ఉంటూ, ఉజ్వల భవిష్యత్తు కొరకు బాటలు వేసుకోవాలని, మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ పిలుపునిచ్చారు. మంగళవారం నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణంలోని మహాత్మా జ్యోతిరావ్ పూలే బీసీ గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసిన మత్తు పదార్థాల నిర్మూలన అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ మాట్లాడుతూ విద్యార్థి దశ మీ జీవితానికి అత్యంత కీలకమైన పునాది. ఈ సమయంలో బారిన పడితే మీ భవిష్యత్తు అంధకారమయమవుతుంది .ఇది కేవలం మీ ఆరోగ్యాన్ని మాత్రమే కాదు, మీ కుటుంబాన్ని, మీ కలలను కూడా నాశనం చేస్తుంది. పోలీసులు మీ శ్రేయోభిలాషులు. ఎన్.డి.పి.ఎస్ యాక్ట్ చాలా కఠినమైనది, ఒకసారి ఈ కేసులో చిక్కుకుంటే జీవితాంతం దాని పర్యవసానాలు అనుభవించాల్సి వస్తుంది. కాబట్టి, మీరంతా చైతన్యవంతులై, మీ స్నేహితులను కూడా ఈ వ్యసనం వైపు వెళ్లకుండా కాపాడాలి" అని హితవు పలికారు. విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా, గంజాయి దుష్ప్రభావాలను వివరించి అవగాహన కల్పించారు. విద్యార్థులు స్కూలు కాలేజీల వద్ద చాక్లెట్ రూపంలో మత్తు పదార్థాలను అమ్ముతున్నారని అలాంటి వాటికి దూరంగా ఉండాలని ఎస్పీ సూచించారు. జిల్లాను మాదకద్రవ్యాల రహితంగా మార్చేందుకు పోలీస్ శాఖ అహర్నిశలు శ్రమిస్తోందని, ఇందులో భాగంగా ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రతిరోజూ వినూత్న కార్యక్రమాలు చేపడుతున్నామని ఎస్పీ తెలిపారు. ప్రజల చైతన్యం, సహకారంతోనే మత్తు పదార్థాలైన డ్రగ్స్, గంజాయిని పూర్తిగా నిర్మూలించగలమని, తద్వారా నేరరహిత సమాజాన్ని స్థాపించగలమని ఆయన గట్టిగా విశ్వాసం వ్యక్తం చేశారు. డ్రగ్స్ గంజాయి వంటి మత్తు పదార్థాల సమాచారం తెలిస్తే విద్యార్థులు 1908 టోల్ ఫ్రీ నెంబర్ కి సమాచారం ఇవ్వాలని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమాలలో మక్తల్ సీఐ రాంలాల్ రాథోడ్, ఎక్సైజ్ సీఐ అశోక్ కుమార్, ఎస్సైలు భాగ్య లక్ష్మీ రెడ్డి, డి వై ఎస్ ఓ వెంకటేష్, ఎంఈఓ అనిల్ గౌడ్, ప్రిన్స్ పాల్ రాములు,పాఠశాల ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతు భరోసాపై కాంగ్రెస్ నాయకుల సంబరాలు




దేవరకద్ర జూన్ 24 ప్రజా జ్యోతిదేవరకద్ర నియోజకవర్గం కేంద్రం పాత బస్టాండ్ దగ్గర తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ సంబురాలు చేసుకున్నారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఏదైతే హామీలు ఇచ్చారో ఆ హామీలన్నీ తూచా తప్పకుండా అమలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి మరియు రాష్ట్ర మంత్రులకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలుపుతూ అదేవిధంగా రైతు భరోసా నిధులు రాష్ట్ర వ్యాప్తంగా విడుదల చేసి రైతన్నల మన్ననలను పొందుతున్న రాష్ట్ర ప్రభుత్వానికి, తొమ్మిది రోజుల వ్యవధిలోనే రైతుల ఖాతాల్లో రైతు భరోసా డబ్బులు 9 వేల కోట్ల రూపాయలు రైతు ఖాతాలో రైతు భరోసా నగదును జమ చేసింది.. అంటే ఇప్పటివరకు 1 కోటి 49 లక్షల 39 వేల 111 ఎకరాలకు రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికే దక్కుతుందని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి అలాగే తెలంగాణ మంత్రులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గ సోనియా గాంధీ, లోక్ సభ పక్షనేత శ్రీ రాహుల్ గాంధీ, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మరియు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు , వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, అదేవిధంగా రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ మరియు సమాచార శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కు మరియు రాష్ట్ర మంత్రి వర్యులు అందరికీ,శాసనసభ సభ్యులకు ,శాసనమండలి సభ్యులకు మరియు దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి జిమ్మెర్ గారికి మండల కాంగ్రెస్ పార్టీ పక్షాన దేవరకద్ర మండల రైతుల పక్షాన ప్రత్యేకమైన అభినందనలు మరియు ధన్యవాదాలు తెలుపుతూ స్వీట్లు పంపిణీ చేసి బాణాసంచా పేల్చి సంబరాలు చేసిన దేవరకద్ర మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈకార్యక్రమంలో దేవరకద్ర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భూనేటి అంజల్ రెడ్డి, మరియు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ హన్మంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు కొండ గోవర్ధన్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి,కుర్వ రామ్ పాండు, వీరప్పయా దేవస్థాన చైర్మన్ బిసు నర్సింహ్ రెడ్డి, మండల ఓబీసీ అధ్యక్షులు వన్నద గోపాల్,గౌని రాము మరియు మండలం లోని వివిధ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి




- పర్యావరణ అనుకూలతకు చెట్లు నాటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి: కృష్ణ ఎస్సై నవీద్

**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జూన్ 24 (ప్రజా జ్యోతి):** మాదకద్రవ్యాల దుర్వినియోగం అక్రమ రవాణా వ్యతిరేక వారోత్సవాల్లో భాగంగా మాదకద్రవ్యాలకు,మత్తు పదార్థాలకు యువకులు బానిసలు కాకుండా వారిని దూరంగా ఉండేలా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులదే అని కృష్ణా ఎస్సై,ఎస్ఎం నవీద్ అన్నారు. మంగళవారం జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గంలోని కృష్ణ మండలం గుడెబల్లూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మొక్కలు నాటి డ్రగ్స్ ,గంజాయి వంటి మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని మొక్కలు నాటడం వల్ల మనకు మంచి ఆక్సిజన్ తో ఆరోగ్యం వస్తుందని అలాగే మత్తు పదార్థాల వల్ల జీవితాలు చిత్తవుతాయని, కావున మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. మత్తు పదార్థాలకు కొద్ది కొద్దిగా అలవాటయితే అది ఒక వ్యసనంగా మారి నేర ప్రవృత్తికి దారితీస్తాయని తెలిపారు. కావున విద్యార్థులు తమ చదువుపై దృష్టి సారించి ఉన్నత ఉద్యోగాలు సాధించాలని కోరారు. అలాగే విద్యార్థులు యువకులు తమ చుట్టుపక్కల ఉన్న వారూ ఎవరైనా మత్తు పదార్థాలు గంజాయి డ్రగ్స్ వంటివి సేవిస్తున్నట్టు తెలిస్తే వెంటనే 1908 టోల్ ఫ్రీ నెంబర్ కు లేదా డయల్ 100 కి సమాచారం ఇవ్వాలని ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచి అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, కృష్ణ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## నాలుగవ తరగతి స్పోర్ట్స్ స్కూల్ కు ఎంపికలు

- జిల్లా యువజన క్రీడాల అధికారి వెంకటేష్ శెట్టి



**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి,జూన్ 24 (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ స్కూల్ హకీంపేట అదిలాబాద్ కరీంనగర్లలో నాలుగవ తరగతిలో ప్రవేశం కోసం ఆన్లైన్ రిజిస్ట్రేషన్ ద్వారా నమోదు చేసుకొని మండల స్థాయిలో ఎంపికైన విద్యార్థులు మరియు నేరుగా ఈనెల 26న జిల్లా కేంద్రంలోని మినీ స్టేడియంలో జిల్లాస్థాయి ఎంపికలు నిర్వహిస్తున్నట్లు జిల్లా యువజన క్రీడాల అధికారి వెంకటేష్ శెట్టి మంగళవారము ఒక పత్రిక ప్రకటనలో తెలిపారు. జిల్లాస్థాయిలో హాజరైన విద్యార్థులకు 9 మోటార్ క్వాలిటీ టెస్టులు నిర్వహించి ఇందులో ప్రతిభ కనబరిచిన పదిమంది బాలురు పదిమంది బాలికలను ఎంపిక చేసి రాష్ట్ర స్థాయిలో జరిగే ఎంపికకు పంపనున్నట్లు ఆయన తెలిపారు. ఎంపికకు వచ్చే విద్యార్థులు స్టడీ సర్టిఫికెట్ జనన ధ్రువీకరణ పత్రం ప్రస్తుత పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు ఐదు మూడవ తరగతి ప్రోగ్రెస్ కార్డ్ ఆధార్ కార్డు కుల ధ్రువీకరణ పత్రము వెంట తెచ్చుకోవాలని ఆయన తెలిపారు. ఎంపికకు వచ్చే విద్యార్థులు ఉదయము 8 గంటలకు గ్రౌండ్లో రిపోర్టు చేయగలరని ఆయన కోరారు.

# రైతు భరోసా పథకం ద్వారా1.64లక్షల మంది రైతులకు లబ్ది

:జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్



గద్వాల జూన్ 24(ప్రజాజ్యోతి ప్రతినిధి):రైతు భరోసా పథకం ద్వారా గత 15 రోజుల్లో ?244 కోట్లు రైతుల ఖాతాల్లోకి 1.64 లక్షల మంది రైతులకు లబ్ధి పొందారు.జిల్లాలోని చిన్న,సన్నకారు రైతులకు పెద్దపీట వేస్తూ,రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతిష్ఠాత్మక రైతు భరోసా పథకం గ్రామీణ వ్యవసాయ రంగాన్ని బలపరిచే దిశగా కొనసాగు ఉందని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు వానాకాలం సాగు ప్రారంభానికి ముందే పెట్టుబడి నిధులను ప్రభుత్వం విడుదల చేస్తూ,జిల్లాలో భూమి కలిగిన1,64,436 మంది రైతుల ఖాతాల్లో ?244,33,53,209 నిధులు జమ చేసినట్లు కలెక్టర్ తెలిపారు.జిల్లాలో మొత్తం1,83,830 మంది రైతులు ఉండగా,198 రెవెన్యూ గ్రామాలు ఉన్నాయని వివరించారు.వ్యవసాయ విస్తరణ అధికారుల సమన్వయంతో రైతుల బ్యాంకు వివరాలను రైతు భరోసా పోర్టల్‌లో నమోదు చేయడంతో,నిధుల విడుదల సజావుగా జరిగిందని చెప్పారు.మిగతా అర్హులైన రైతులకు కూడా త్వరలోనే వారి భూస్థితిని బట్టి నిధులు జమ చేయనున్నట్లు తెలిపారు. పంటల సాగు ప్రారంభానికి ముందే నిధులు విడుదల చేయడం వల్ల రైతులు పెట్టుబడి ఒత్తిడిలోనుంచి బయటపడుతున్నారని,ఇది పంటల ఉత్పాదకత పెంపుకు దోహదం చేస్తుందని పేర్కొన్నారు.రైతు భరోసా నిధులు ముందస్తుగా లభించడంపై రైతులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తుండటం గర్వకారణమని కలెక్టర్ అన్నారు.రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని,ఈ తరహా పథకాలు రైతుల జీవితాల్లో భరోసా నింపుతున్నాయని కలెక్టర్ అభిప్రాయపడ్డారు.

# విద్యార్థుల్లో నైతిక విలువలను పెంపొందించాలి..

స్వామి మునీశ్వర నంద జీ

లక్ష్మీ పల్లి పాఠశాలకు నోటు పుస్తకాల అందజేత..




దేవరకద్ర జూన్ 24 ప్రజా జ్యోతి విద్యార్థుల్లో నైతిక విలువలను పెంపొందించాలని భారత సేవాశ్రమ సంఘం కార్యదర్శి స్వామి మునీశ్వర నందజీ పిలుపు నిచ్చారు. పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు, జూనియర్ రెడ్ క్రాస్ సమన్వయ కర్త లయన్ అశ్విని చంద్రశేఖర్ అభ్యర్థన మేరకు మంగళ వారం దేవరకద్ర మండలం లక్ష్మీ పల్లి ప్రాథమిక పాఠశాల కు ఉచితంగా 500 నోటు పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా స్వామి మునీశ్వర నందజీ మాట్లాడుతూ విద్యార్థుల్లో చిన్నతనం నుంచే క్రమశిక్షణ, దేశ భక్తి,దైవ భక్తి, సేవా భావం ను పెంపొందించి వారి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని సూచించారు. పరిశుభ్రత, ఆరోగ్యంపై విద్యార్థుల్లో అవగాహన కల్పించాలని కోరారు. పేదల విద్య, ఆరోగ్యం లక్ష్యంగా భారత సేవాశ్రమ సంఘం పనిచేస్తుందని అన్నారు విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధియే లక్ష్యంగా ఉపాధ్యాయులు పనిచేయాలన్నారు. రెడ్ క్రాస్ చైర్మన్ లయన్ నటరాజ్ మాట్లాడుతూ గత 17 ఏళ్ల నుంచి జిల్లాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉచితంగా నోటు పుస్తకాలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు లయన్ అశ్విని చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు భారత సేవాశ్రమ సంఘం అందిస్తున్న సేవలు ఎనలేనివన్నారు. అనంతరం స్వామి మునీశ్వర నందజీని శాలువతి సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అశ్విని చంద్రశేఖర్, నాగేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


# ప్రభుత్వ డిగ్రీ కాలేజీ అడ్మిషన్ ప్రక్రియను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి.

ఏబీవీపీ నాయకులు వినయ్



మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి,జూన్ 24 (ప్రజా జ్యోతి): ప్రభుత్వ డిగ్రీ కాలేజీ అడ్మిషన్ ప్రక్రియను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఏబీవీపీ నాయకులు వినయ్ అన్నారు. మంగళవారం ముఖ్యకార్యకర్తల సమావేశం అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మక్తల్ నియోజకవర్గ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2025-26 విద్యాసంవత్సరానికై ఆన్లైన్ అడ్మిషన్ ప్రక్రియ ప్రారంభమైందని జూన్ 25 వ తేదీ వరకు ఈ ప్రక్రియ ఉంటుందని మక్తల్ పట్టణ మరియు వివిధ గ్రామాల మండలాల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏబీవీపీ నాయకులు వినయ్ అన్నారు. వారు మాట్లాడుతూ ఇంటర్ పూర్తి చేసుకున్న విద్యార్థులు ఉన్నత విద్యా కోసం దోస్త్ సైట్ ద్వారా పాలమూరు యూనివర్సిటీ అనుబంధంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల మక్తల్ కోడ్ 3111 ను ఎంపిక చేసుకొని కావాల్సిన కోర్సుకు అప్లై చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు ఆంగ్ల మాధ్యమం కూడా ఉంది అందరు ఉపయోగించుకోవాలని ఈ డిగ్రీ కళాశాల కోసం ఎన్నో ఏళ గా సుదీర్ఘ పోరాటం చేసిన తరువాత వచ్చిన ఈ సువర్ణావకాశాన్ని ప్రతి ఎబివిపి విద్యార్థి నాయకులు నవీన్, సందీప్, నాని, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ స్వయంభూ తిమ్మప్ప స్వామిని దర్శించుకున్న రిటైర్డ్ ఈవో



మల్దకల్ జూన్ 24(ప్రజా జ్యోతి డివిజన్):శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానము కార్యనిర్వహణాధికారిగా పనిచేసి, రిటైర్డ్ అయిన ఈవో ఎన్ గురురాజు మంగళవారం శ్రీ స్వయంభూ తిమ్మప్ప స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మధుసూదనాచారి అర్చనలు నిర్వహించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా దేవాలయానికి ఆయన పని చేసిన రోజులను గుర్తు చేసుకున్నారు.

## బాధితులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



అడ్డాకుల. జూన్ 24 (ప్రజా జ్యోతి) అడ్డాకుల మండలంలో ని శాఖాపూర్ గ్రామానికి చెందిన పలువురు బాధితులను దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి మంగళవారం సాయంత్రం పరామర్శించారు. కాలు ఫ్యాక్చర్ అయి శస్త్రచికిత్స చేసుకున్న పల్లె కుర్మన్న, కంటి ఆపరేషన్ చేసుకున్న మాజీ సర్పంచ్ కృష్ణయ్య గౌడ్ లను పరామర్శించారు. అనంతరం కృష్ణంరాజు తల్లి పార్వతమ్మ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అడ్డాకులలో కాంగ్రెస్ నాయకుల సంబురాలు



అడ్డాకుల, జూన్ 24 (ప్రజా జ్యోతి) రైతు భరోసా నిధులు రాష్ట్ర వ్యాప్తంగా విడుదల చేసినందుకు అడ్డాకుల మండల కేంద్రంలోని బస్టాండు ఆవరణలో మంగళవారం సాయంత్రం కాంగ్రెస్ పార్టీ నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి, చిత్రపటాలకు పాలాభిషేకం చేసి బాణాసంచా కాల్చి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కోయిల్ కొండ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా రైతు భరోసా సంబురాలు



**నారాయణపేట నియోజకవర్గ ప్రతినిధి 23 జూన్ (ప్రజా జ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రైతులకు సాగుకు సహాయంగా 15 ఎకరాల రైతులకు కూడా రైతు భరోసా వేయడం పట్ల వర్షం వ్యక్తం చేస్తూ నారాయణపేట నియోజకవర్గంలోని కోయిల్ కొండ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా రైతు భరోసాపై సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఏదైతే హామీలు ఇచ్చారో ఆ హామీలన్నీ తూచా తప్పకుండా అమలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి మరియు రాష్ట్ర మంత్రులకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలుపుతూ అదేవిధంగా రైతు భరోసా నిధులు రాష్ట్ర వ్యాప్తంగా విడుదల చేసి రైతన్నల మన్ననలను పొందుతున్న రాష్ట్ర ప్రభుత్వానికి, తొమ్మిది రోజుల వ్యవధిలోనే రైతుల ఖాతాల్లో రైతు భరోసా డబ్బులు 9 వేల కోట్ల రూపాయలు రైతు ఖాతాలో రైతు భరోసా నగదును జమ చేసింది. అంటే ఇప్పటివరకు 1 కోటి 49 లక్షల 39 వేల 111 ఎకరాలకు రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికే దక్కుతుందని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి అలాగే తెలంగాణ మంత్రులకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలుపుతూ అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు లోక్ సభ పక్షనేత రాహుల్ గాంధీ, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మరియు ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణికా రెడ్డికి మండల కాంగ్రెస్ పార్టీ పక్షాన, రైతుల పక్షాన ప్రత్యేకమైన అభినందనలు మరియు ధన్యవాదాలు తెలుపుతూ టపాసులు పేల్చి పాలాభిషేకం చేశారు. కోయిల్ కొండ కాంగ్రెస్ మండల కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కమిషనర్ కు సమ్మె నోటీసులు అందజేసిన మున్సిపల్ యూనియన్ నాయకులు



**నారాయణపేట నియోజకవర్గ ప్రతినిధి 23 జూన్ (ప్రజా జ్యోతి):** దేశవ్యాప్తంగా జూలై 9న సార్వత్రిక సమ్మెలో నారాయణపేట మున్సిపల్ ఉద్యోగ కార్మికులు పాల్గొంటున్నట్లు మున్సిపల్ కమిషనర్ భోగేశ్వర్ కు మంగళవరం రోజు తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్(సిఐటియు) ఆధ్వర్యంలో సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ యూనియన్ నాయకులు కే.సాయిలు మాట్లాడుతూ కార్మికులకు నష్టం కలిగించే నాలుగు కార్మిక కోడ్లు రద్దు చేయాలని, మున్సిపల్ ఉద్యోగులకు కనీస వేతనం 26 వేల రూపాయలు అమలు చేయాలని కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని కోరుతు జూలై 9 జరిగే దేశవ్యాప్త సమ్మెలో మున్సిపల్ ఉద్యోగ కార్మికులందరూ పాల్గొంటున్నట్లు తెలిపారు. పెరుగుతున్న ధరలకనుగుణంగా ఉద్యోగ కార్మికులకు కనీస వేతనం పెంచాలని కోరారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ పద్ధతిలో ఉద్యోగం అభద్రత భావనలో పనిచేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమ్మె నోటీసు అందజేసిన వారిలో మున్సిపల్ యూనియన్ నాయకులు గణేష్, ఆశప్ప, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# మద్దూర్ కాంగ్రెస్ నాయకుల సంబురాలు

**రాష్ట్రవ్యాప్తంగా 9 రోజుల్లో రూ.9,000 కోట్ల రైతుల ఖాతాలలో జమ:పిఏసిఎస్ చైర్మన్ నర్సిములు**




**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి జూన్24:**రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమంలో భాగంగా ప్రవేశ పెట్టిన "రైతు భరోసా" పథకం కింద కేవలం 9 రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా 9,000 కోట్ల రూపాయలను రైతుల ఖాతాలలో జమ చేసిన సందర్భాన్ని పురస్కరించుకొని మద్దూర్ మండలంలోని రైతు వేదికలో మంగళవారం సాయంత్రం కాంగ్రెస్ పార్టీ నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, చిత్రపటాలకు పాలాభిషేకం చేసి బాణాసంచా కాల్చి సంబరాలు నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వం రైతులను పట్టించుకోలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల యొక్క కష్టాలను తీరుస్తుందని కాంగ్రెస్ నాయకులు అన్నారు.ె ైతులకు ఇచ్చిన మాట కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చిందని తెలిపారు.ె ైతులకు ఇన్పుట్ సబ్సిడీ కింద కందులు పంపిణీ చేశారు.రైతు భరోసా సంబరాలలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి రైతులతో నిర్వహించే ముఖాముఖి కార్యక్రమానికి పిఏసిఎస్ చైర్మన్ నర్సిములు, కోస్గి మార్కెట్ కమిటీ చెర్మాన్ ముద్ది బీములు, మాజీ జెడ్పిటిసి రఘుపతి రెడ్డి, మండల ఉపాధ్యక్షులు సి. చంద్రప్ప, జంగంబాబు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అధికారులు హాజరయ్యారు.

# నారాయణపేట బంద్ విజయవంతం

**ఏరియా ఆసుపత్రిని ఏర్పాటు చేయాలని బీజేపీ ఆధ్వర్యంలో నారాయణపేట బంద్ కార్యక్రమం**



**నారాయణపేట నియోజకవర్గ ప్రతినిధి 23 జూన్ (ప్రజా జ్యోతి):** నారాయణపేట నుంచి మెడికల్ కాలేజీకి తరలించిన ఏరియా ఆసుపత్రిని తిరిగి ఇక్కడే ఏర్పాటు చేయాలంటూ బీజేపీ ఆధ్వర్యంలో పట్టణాన్ని బంద్ చేయించి నిరసన తెలిపారు. ఆర్టీసీ డిపో ముందు బైఠాయించి బస్సులు బయటికి రాకుండా అడ్డుకొని ప్రభుత్వ చర్యలకు నిరసన తెలిపారు. నారాయణపేట నుంచి 16 కిలోమీటర్ల దూరంలో అప్పంపల్లి వద్ద ఉన్న మెడికల్ కాలేజీ ఆసుపత్రికి రోగులు వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే ఆసుపత్రిని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. వ్యాపారస్తులు స్వచ్ఛందంగా దుకాణాలు మూసివేసి బంద్ కు సహకరించారు. నిరసనలో రాష్ట్ర నాయకులు నాగూరావు నామాజీ, జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మార్కెటింగ్ సేల్స్ అండ్ ఫార్మా మెడిటెక్, బి. ఎఫ్. ఎస్. ఐ కోర్సుల ద్వారా డిగ్రీ చదువుతూనే సంపాదించండి




**మహబూబ్ నగర్ జూన్ 24 ( ప్రజా జ్యోతి ప్రతినిధి )** మార్కెటింగ్ సేల్స్ అండ్ ఫార్మా మెడిటెక్, బి. ఎఫ్. ఎస్. ఐ కోర్సుల ద్వారా డిగ్రీ చదువుతూనే సంపాదించవచ్చని ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ అటానమస్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్. వి. రాజేంద్రప్రసాద్ ఒక ప్రకటనలో తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలితో కలిసి లైఫ్ సైన్సెస్ సెక్టార్ స్కిల్ డెవలప్మెంట్ కౌన్సిల్ ద్వారా మూడు లేక నాలుగు సంవత్సరాల అప్రెంటిస్షిప్ ఎంబెడెడ్ డిగ్రీ ప్రోగ్రామ్ (ఏఈడిపి) అనే ప్రోగ్రాంలో అప్రెంటిస్ షిప్ శిక్షణను ఒక ప్రధాన భాగంగా సమగ్ర పరచడానికి రూపొందించబడిన ఒక కార్యక్రమం ఇది విద్యార్థులను అధ్యయనాలతో పాటు ఆచరణాత్మక ఉద్యోగ అనుభవాన్ని పొందేందుకు వారి ఉపాధి సామర్థ్యాన్ని పెంపొందించడానికి మరియు వర్క్ ఫోర్స్ కు వారిని సిద్ధం చేయడానికి డిగ్రీ అలాగే ఉద్యోగం లక్ష్యంగా పెట్టుకున్న కార్యక్రమం అని ఏఈడిపి తెలంగాణ ఇన్చార్జ్ పృథ్వి ఈ కోర్సుల ప్రాధాన్యత వివరాలను పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా తెలిపారు. జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ అటానమస్ కళాశాలలో ఈ కార్యక్రమం కింద ప్రముఖ లైఫ్ సైన్సెస్ లో మార్కెటింగ్ సేల్స్ అండ్ ఫార్మా మెడిటెక్ అలాగే బీకాంలో బి ఎఫ్ ఎస్ ఐ కోర్సులను కళాశాల దోస్త్ అడ్మిషన్ ప్రమాణాల ప్రకారం ఏదైనా గ్రూప్ ను విద్యార్థులు ఎంచుకొని గ్రాడ్యుయేషన్ తర్వాత మెరుగైన ఉపాధి సామర్థ్యాలను పెంచుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్. వి. రాజేంద్రప్రసాద్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మ అనురాధ, మధుసూదన్ శర్మ, డాక్టర్ శ్రీదేవి, అనిత, సుధాకర్ రెడ్డి మద్దిలేటి పాల్గొన్నారు. ?

# దివ్యాంగులను సామాన్య వ్యక్తుల వలె గౌరవించాలి

-ఏ సి పి శ్రీరామ్ ఆర్య

**నాగర్ కర్నూల్ : జూన్ 24ప్రజా జ్యోతి** రాష్ట్ర హైకోర్టు ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ నాగర్ కర్నూల్ చైర్మన్ మరియు సెక్రెటరీ ఆదేశాల మేరకు మంగళవారం కుమ్మెర జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్ లో నిర్వహించిన నాల్సా లీగల్ సర్వీసెస్ పర్సన్ విత్ మెంటల్ ఇల్ నెస్ అండ్ పర్సన్స్ విత్ ఇంటలెక్చువల్ డిసబులిటీస్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ శ్రీరామ్ ఆర్య హాజరయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ దివ్యాంగులను వైకల్యం కారణంగా చిన్న చూపు చూడరాదని వారి యొక్క స్వేచ్ఛను హరించరాదని వారిని కూడా సామాన్య వ్యక్తుల వలె గౌరవించాలి వారి వైకల్యాన్ని మానవత్వం లో భాగంగా గుర్తించి గౌరవించాలని అన్నారు. దివ్యాంగులను ఎవరైనా అవమానపరిచిన వారిపై దాడి చేసిన వారిని లైంగికంగా వేధించిన వారికి ఆహారం ఇవ్వకపోయినా అలాంటి వ్యక్తులను దివ్యాంగుల హక్కు చట్టం 2016 ప్రకారం ఆరు నెలల నుంచి ఐదు సంవత్సరాల వరకు జైలు శిక్ష మరియు 50,000 నుంచి 5,00,000 వరకు జరిమానా విధించవచ్చు అన్నారు.



దివ్యాంగులను తల్లిదండ్రులనుంచి విడదీయరాదని దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వం స్థానిక సంస్థలు పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయాలని చట్టం చెబుతుంది,వయోజన విద్యను అందించి ఉపాధి అవకాశాలను కల్పించాలని వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని దివ్యాంగుల మనోవికాసం కోసం వారి సామర్థ్యాన్ని బట్టి క్రీడలు నిర్వహించి బహుమతులు అందించడంతో వారికి ఆరోగ్య భీమా చేయాలని, దివ్యాంగులు తమ సమస్యల కోసం టోల్ ఫ్రీ నెంబర్ 14416 కు ఫోన్ చేసి రక్షణ పొందాలన్నారు.ఈ కార్యక్రమంలో ధనుంజయ ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు పత్రికా సోదరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల నిర్మూలనకు మహా పథం

2500 విద్యార్థులతో పోలీస్ లు అవగాహన కార్యక్రమం

యువతను రక్షించేందుకు పోలీస్ లు మౌలిక పోరాటం

**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) జూన్ 24:** మాదకద్రవ్యాల నిర్మూలన వారోత్సవాల సందర్భంగా మంగళవారం నాడు జిల్లా కేంద్రంలోని బాయ్స్ కాలేజీ గ్రౌండ్‌లో భారీ స్థాయిలో జరిగిన మాదక ద్రవ్యాల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ డి. జానకి ముఖ్య అతిథిగా హాజరై ఆమె మాట్లాడుతూ 2500 మంది కళాశాల విద్యార్థులతో మారకద్రవ్యాల వినియోగంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. వాటి వల్ల కలిగే దుష్పరిణామాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ విద్యార్థులు అధ్యాపక సిబ్బంది కలిసి మారకద్రవ్యాలను దూరంగా ఉంచి సమాజాన్ని రక్షిద్దాం అనే నినాదంతో ప్రతిజ్ఞ చేశారు. మాదకద్రవ్యాల ప్రభావం విద్యార్థుల పై పడకుండా జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. యువతను రక్షించడం మనందరి బాధ్యత ప్రతి కుటుంబం విద్యాసంస్థ సమాజం ఈ జాగ్రత్తతో భాగ్యసాములై ఉండాలని యువత ఈ దేశ భవిష్యత్తు మనందరిపై ఉందని అందరూ కలిసికట్టుగా ఉండి సరైన దిశలో యువత ముందుకు సాగాలని ఆమె తెలిపారు. మాదకద్రగాలను సరపరా చేసే వ్యక్తులపై జిల్లా పోలీస్ శాఖ చర్యలు తీసుకుంటుందని ఆమె అన్నారు. పలు కేసుల్లో నిందితులను అరెస్ట్ చేసి న్యాయ ప్రక్రియకు లోబరిచినట్లు తెలిపారు. యువతలో మానసిక ధైర్యాన్ని ఉంచడంలో కీలకపాత్ర పోషిస్తుందని తెలిపారు. ప్రతి పోలీస్ స్టేషన్ స్థాయిలో నిర్వహించాలనే లక్ష్యంతో ప్రత్యేక కార్యక్రమం క్యాలెండర్



రూపొందించామని సమాజం నాణ్యత గల జీవనాన్ని కొనసాగించాలంటే మత్తు పదార్థాల నిర్మూలన అత్యవసరమని ఆమె అన్నారు. ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని విద్యార్థులు సందేహాలు ప్రత్యక్షంగా ఇవ్వవచ్చునని తెలిపారు. పోలీస్ శాఖ తరపున అందరూ మత్తు పదార్థాల నిర్మూలనలో భాగ్యస్వాములై మద్దతు ఇవ్వాలని ఆమె తెలిపారు. ఐ యాం యాంటీ డ్రగ్ సోల్జర్ అనే పోస్టర్ పై ఉన్న క్యూఆర్ కోడ్ నీ స్కామ్ చేసి నమోదు చేసుకొని మాదకద్రవ్యాల నిర్మూలనలో భాగ్యస్వామ్యం కావాలని తెలిపారు. మాదకద్రవ్యాల నివారణపై రూపొందించిన పోస్టర్లను ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో డిస్టిక్ వెల్ఫేర్ ఆఫీసర్ జరీనా బేగం. డీఎస్పీ రమణారెడ్డి.డి ఐ ఈ ఓ గర్ల్స్ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ కౌసర్ జహర్. టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఇజాజ్ ఉద్దీన్. బాయ్స్ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ నర్సింలు. ఐటీ కోర్ టీం ఎస్సై రవి. మున్సిపల్ అధికారులు టీచింగ్ స్టాప్. విద్యార్థులు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఇతర పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# వేలాడుతున్న ఐమాక్స్ లైట్స్

**జూన్ 25 ప్రజా జ్యోతి వనపర్తి జిల్లా** చిన్నంబావి మండల కేంద్రంలోని వాల్మీకి గుడి ముందు ఐమాక్స్ లైట్స్ గత కొన్ని రోజుల నుండి కింద పడిపోవడానికి సిద్ధంగా ఉన్నది ఐమాక్స్ లైట్స్ కు పి టింగు చేసిన బోల్టాలు ఊడిపోవడంతో ఎప్పుడెప్పుడు కింద పడదామని ఎదురుచూస్తున్నట్టుగా ఉన్నదని ప్రజలు అంటున్నారు ఎవరి మీద పడుతుందోనని ప్రజలు భయందోళనకు గురి అవుతున్నారు ఎప్పుడు రద్దీగా ఉండే చిన్నంబావి చివరస్తాలో అధికారులు గమనించకపోవడం గమనహార్థం



## ఇరాన్ పై అమెరికన్ సామ్రాజ్యవాద దురాక్రమణ దాడిని ఖండించండి

ౣసీపీఐ(ఎం.ఎల్)మాస్ లైన్ జిల్లా కార్యవర్గ సభ్యులు కిరణ్

**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,జూన్ 24 (ప్రజా జ్యోతి):** ఇరాన్ దేశంపైఅమెరికన్ సామ్రాజ్యవాదులు చేసిన యుద్ధ దాడిని ప్రపంచ ప్రజలందరూ ముక్తకంఠంతో ఖండించాలని సీపీఐ(ఎం.ఎల్)మాస్ లైన్ జిల్లా కార్యవర్గ సభ్యులు యస్ కిరణ్ ప్రజలకు పిలుపునిచ్చారు. ఇరాన్ పై అమెరిక, ఇజ్రాయెల్ దాడులకు నిరసనగా మంగళవారం నారాయణపేట జిల్లా మఖ్తల్ అంబేద్కర్ చౌరస్తా వద్ద సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ సబ్ డివిజన్ కార్యదర్శి భగవంతు అధ్యక్షత వహించగా, సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ జిల్లా కార్యవర్గ సభ్యులు యస్ కిరణ్,టియుసిఐ జిల్లా ఉపాధ్యక్షులు ఏజీ భుట్టో,పిఓ డబ్ల్యూ జిల్లా అధ్యక్షులు శారద,పిడియస్ యు జిల్లా కార్యదర్శి అజయ్ పివైఎల్ జిల్లా నాయకులు మల్లేష్ లు మాట్లాడుతూ మార్కెట్ ను జయించడం కోసం అమెరికన్ సామ్రాజ్యవాదులు తమ తొత్తు ప్రభుత్వాలను ఆసరా చేసుకొని మిగతా ప్రపంచ దేశాలపై దాడులకు దిగుతూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ఆసియా ఖండంలో పట్టు సాధించడం కోసం ఇజ్రాయిల్, పాకిస్తాన్,దక్షిణకొరియాలను స్థావరాలుగా ఏర్పరచుకొని తనను ఎదిరించిన దేశాలపై యుద్ధాలు చేస్తుందని వారు అన్నారు. ఒక కుక్కను చంపాలంటే దాన్ని పిచ్చికుక్కగా ప్రచారం చేయాలనే సామెత. ఈ సామెత ఆధారంగా అమెరికా ఇజ్రాయిల్ కలిసి ఇరాన్ వద్ద అనుబాంబులు ఉన్నాయంటూ గత కొంతకాలంగా గోబెల్స్ ప్రచారం చేస్తూ ఇప్పుడు దాడులకు దిగారని ఆరోపించారు. అమెరికన్ సామ్రాజ్యవాదులకు ఇది వెన్నతో పెట్టిన విద్య అని, గతంలో సద్దాం హుస్సేన్ తదితరులు అందర్నీ కూడా ఈ విధంగా ప్రచారం చేసి చంపాలని కుట్రలు చేసిందని ఆరోపించారు. అను బాంబులు ఉంటే యుద్ధాలు చేయాలనుకుంటే మరి ప్రస్తుతం పాకిస్తాన్ దగ్గర వందల కొలది అనుబాంబులు ఉన్నాయని అమెరికానే చెప్పింది,మరి వారి మీద ఎందుకు యుద్ధం చేయట్లేదని ప్రశ్నించారు. దీని అర్థం అను బాంబులు కాదని తన చెప్పు చేతుల్లో ఉండని దేశాలను ఈ విధంగా బెదిరిస్తున్నారని ఆరోపించారు. ఒకవేళ ఇరాన్ వద్ద అనుబాంబులు ఉంటే అమెరికా చేసిన దాడులకు ఈపాటికి ప్రపంచ వ్యాప్తంగా రేడియేషన్ పెరగాల్సి ఉండే, కానీ ఇంతవరకు రేడియేషన్ ఏ మాత్రం లేదని యుఎన్ఓ ప్రకటించడాన్ని పట్టి చూస్తే అక్కడ అణు స్థావరాలు లేవని ప్రపంచానికి అర్థమైందని అన్నారు. పాలస్తీనా ప్రజల మీద ఉక్రెయిన్ ప్రజల మీద ఇజ్రాయిల్ దాడులు చేసినప్పుడు నోరు మెదపని భారత ప్రభుత్వం కూడా , తన దేశాన్ని రక్షించుకునే శక్తి ఇరాన్ కి ఉన్నదని నిరూపించుకునేటందుకు ఇజ్రాయిల్ మీద దాడి చేసిన వెంటనే ఆగ మేఘాల మీద మోడీ ప్రభుత్వం స్పందించిన తీరును బట్టి చూస్తే, భారత ప్రభుత్వం కూడా సామ్రాజ్యవాదులకు వంతపాడుతుందనిఅన్నారు అందుకే భారత ప్రభుత్వం ఇజ్రాయిల్ తో దౌత్య సంబంధాలను తెగదెంపులు చేసుకోవాలని డిమాండ్ చేసినారు. ఇజ్రాయిల్ అమెరికన్ సంయుక్త కుట్రతో ఇరాన్ పై దాడి చేయడాన్ని ప్రపంచ ప్రజలు ముక్తకంఠంతో ఖండించాలని కోరారు. సామ్రాజవాదుల కుట్రలను, భారత ప్రభుత్వ ద్వంద్వ నీతి పరిపాలనను అర్థం చేసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేసినారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ నాయకులు బుడ్డ కిష్టప్ప,మైమూద్, ఆనంద్, అయ్యప్ప, నాగన్న, రాజు, పాండు, మల్లేష్, కోరి రాము, గట్టపోల్లరాజు , నరసమ్మ , జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలను భాగస్వామ్యం చేస్తూ వన మహొత్సవం కార్యక్రమం విజయవంతం చేయాలి

రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కే. రామ కృష్ణా రావు.

ప్రతి పట్టణంలో కనీసం 500 మంది నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు

పెండింగ్ డబుల్ బెడ్ రూం ఇండ్లను లబ్దిదారుల ద్వారా పూర్తి చేయాలి

రైతులకు సమృద్ధిగా ఎరువుల సరఫరాకు పకడ్బందీ చర్యలు

లక్షా 25 వేల ఎకరాల ఆయిల్ పామ్ పంట సాగు విస్తీర్ణ లక్ష్యంగా చర్యలు

ఆగస్టు 15 నాటికి భూ భారతి రెవెన్యూ సదస్సుల క్రింద వచ్చిన దరఖాస్తుల పరిష్కారం

ముప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీఎస్.




నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి జూన్24:ప్రజలను భాగస్వామ్యం చేస్తూ వన మహొత్సవం కార్యక్రమం విజయవంతం చేయాలని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కే. రామ కృష్ణా రావు అన్నారు.మంగళవారం హైదరాబాద్ నుంచి సి.ఎస్ కే.రామ కృష్ణా రావు ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఆన్ లైన్ నుంచి అటవీ పర్యావరణ శాఖ మంత్రి వర్యులు కోండా సురేఖ హాజరయ్యారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ నుంచి పాల్గొన్నారు.వన మహొత్సవం కార్యక్రమం, ఇందిరమ్మ ఇండ్ల, ఎరువుల లభ్యత, ఆయిల్ పామ్ పంట విస్తరణ, సీజనల్ వ్యాధుల నియంత్రణకు చర్యలు, భూ భారతి దరఖాస్తుల పరిష్కారం వంటి పలు అంశాల పై సీఎస్ సుదీర్ఘంగా చర్చించి పలు సూచనలు చేశారు.రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కే. రామ కృష్ణా రావు మాట్లాడుతూ, 2 లక్షల 30 వేల కు పైగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను లబ్దిదారులకు పంపిణీ చేశామని, లక్షకు పైగా ఇండ్ల నిర్మాణ పనులు గ్రౌండ్ అయ్యాయని అన్నారు. పెద్ద వర్షాలు కురవడానికి ముందే మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్, బేస్మెంట్ స్థాయి వరకు నిర్మాణం జరిగేలా చూడాలని సీఎస్ సూచించారు.ఇందిరమ్మ ఇండ్ల కోసం ఉచితంగా ఇసుక సరఫరా చేస్తూ సీనరేజీ చార్జీలను ప్రభుత్వం రద్దు చేసిందని అన్నారు.డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పెండింగ్ పనులు లబ్ధిదారులు పూర్తి చేసుకునేలా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని అన్నారు. ప్రస్తుతం ఎంత మేరకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం జరిగిందో ఎంబీ రికార్డులను నమోదు చేసి లబ్ధిదారులకు ఇండ్లను కేటాయించాలని, ప్రభుత్వం మిగిలిన పనులు పూర్తి చేసేందుకు అవసరమైన నిధులు లబ్ధిదారుల ఖాతాలో జమ చేస్తుందని అన్నారు.పిఎం ఆవాస్ యోజన అర్బన్ 2.0 క్రింద మనకు లక్షా 13 వేల ఇండ్లను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిందని, ప్రతి పట్టణం నుంచి కనీసం 500 మంది నిరు పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కలెక్టర్ లకు సీఎస్ సూచించారు.వన మహొత్సవం కార్యక్రమం క్రింద ఇండ్లకు పంపిణీ చేసే మొక్కల పెంపకం సైతం పరిశీలించాలని, మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని సీఎస్ కలెక్టర్ లకు సూచించారు. ప్రతి జిల్లా ప్రత్యేకమైన ప్రణాళికను సిద్ధం చేసుకుని వన మహొత్సవం కార్యక్రమాన్ని నిర్వహించాలని, నాటిన మొక్కల వివరాలను ఎప్పటికప్పుడు జియో కో-ఆర్డినేట్స్ తో ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు.ప్రతి జిల్లాలో ఎరువుల లభ్యత స్టాక్ పై రివ్యూ పెట్టాలని అన్నారు.జూలై వరకు అవసరమైన స్టాక్ ప్రస్తుతం అందుబాటులో ఉందని,సెప్టెంబర్ నాటికి అవసరమైన ఎరువుల స్టాక్ ప్రొక్యూర్ చేస్తున్నామని అన్నారు. ఎరువుల స్టాక్ ను ప్రత్యేక అధికారులను నియమించి ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అన్నారు.రిటైల్ విక్రయాలను డిజిటలైజ్ చేయాలని కలెక్టర్ లకు సీఎస్ సూచించారు.వ్యవసాయ సహకార సంఘాలు,ఎరువుల షాప్ వద్ద ఎక్కడ కొరత రాకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అన్నారు.లక్షా 25 వేల ఎకరాలలో ఆయిల్ పామ్ పంట సాగు ప్రస్తుత సంవత్సరం విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు.రైతులకు లాభసాటి పంట ఆయిల్ పామ్ పట్ల అవగాహన కల్పిస్తూ పంట విస్తరణకు చర్యలు తీసుకోవాలని అన్నారు.భూ భారతి చట్టం రెవెన్యూ సదస్సుల ద్వారా దాదాపు 8 లక్షల 27 వేల దరఖాస్తులు వచ్చాయని, వీటిని సాధా బైనామా, ఆర్ఓఆర్ సమస్యలు, పట్టాలో కరెక్షన్స్ వంటి వివిధ సమస్యల పై దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఆగస్టు 15 నాటికి ఈ దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సీఎస్ ఆదేశించారు.డెంగ్యూ, మల్లేరియా,చికెన్ గున్యా వంటి సీజనల్ వ్యాధులను నియంత్రించేందుకు జిల్లాల్లో పటిష్ట చర్యలు తీసుకోవాలని, కలెక్టర్ లు ప్రత్యేక శ్రద్ధ వహించి సీజనల్ వ్యాధుల నియంత్రణ పై అవగాహన కల్పన, పర్యవేక్షణ వంటి పలు కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు.టీబీ ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో వల్నరబుల్ ప్రాంతాల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి లక్షణాలు గల ప్రతి ఒక్కరికి పరీక్షలు నిర్వహించి వ్యాధి నిర్ధారణ జరిగిన వారికి అవసరమైన చికిత్స అందించాలని అన్నారు.ఆన్ లైన్ నుంచి వీసి లో పాల్గొన్న అటవీ, పర్యావరణ శాఖ మంత్రి వర్యులు కొండా సురేఖ మాట్లాడుతూ, ప్రజలను భాగస్వామ్యం చేస్తూ వన మహోత్సవం కార్యక్రమం నిర్వహించాలని అన్నారు. జిల్లాలో మంత్రులు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గోన్నాలని అన్నారు.గతం కంటే మెరుగ్గా ప్రజల్లో వన మహొత్సవం కార్యక్రమం తీసుకుని వెళ్ళాలని, ప్రతి రోజూ ఒక్కో శాఖ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించాలని అన్నారు.జిల్లాల్లో వి.ఐ.పి పర్యటనల సందర్భంగా తప్పనిసరిగా మొక్కలు నాటేలా చూడాలని అన్నారు.అవెన్యూ ప్లాంటేషన్ పరిధిలో ఎత్తైన మొక్కలు నాటి వాటి రక్షణకు చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు.అటవీ ప్రాంతంలో కోతులకు అవసరమైన పండ్ల మొక్కలను పెద్ద ఎత్తున బ్లాక్ ప్లాంటేషన్ పెంచాలని అన్నారు.జిల్లాలకు కేటాయించిన వన మహొత్సవం లక్ష్యాలను కలెక్టర్ల ఆధ్వర్యంలో ప్రత్యేక శ్రద్ధ వహించి పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ.. వన మహొత్సవ కార్యక్రమంలో భాగంగా శాఖల వారీగా అధికారులకు మొక్కలు నాటేలా టార్గెట్ నిర్దేశించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో మొత్తం 21 ప్రాంతాలను వీ ఐ పీ లు మొక్కలు నాటేందుకు గుర్తించడం జరిగిందని జిల్లాలో ఆయిల్ పామ్ పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించడంతో పాటు ప్రత్యేక దృష్టి సారించినట్లు ఆమె తెలిపారు. క్రమం తప్పకుండా జిల్లాలోని ఎరువుల దుకాణాలలో తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాలో ఎరువుల కొరత ఏమీ లేదని కలెక్టర్ వివరించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్,ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్, డీఆర్డీఓ మొగులప్ప, హౌసింగ్ పీ డీ శంకర్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ జయ చంద్రమోహన్, హార్టికల్చర్ అధికారి, ఇతర అధికారులు, పాల్గొన్నారు.

## డిగ్రీ కాలేజీ అడ్మిషన్ ప్రక్రియను సద్వినియోగం చేసుకోవాలని ఏబీవీపీ పిలుపు

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,జూన్ 24 (ప్రజా జ్యోతి): ప్రభుత్వ డిగ్రీ కాలేజీ అడ్మిషన్ ప్రక్రియను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఏబీవీపీ నాయకులు వినయ్ అన్నారు. మంగళవారం ముఖ్యకార్యకర్తల సమావేశం అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మఖ్తల్ నియోజకవర్గ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2025-26 విద్యాసంవత్సరానికై ఆన్లైన్ అడ్మిషన్ ప్రక్రియ ప్రారంభమైందని జూన్ 25 వ తేదీ వరకు ఈ ప్రక్రియ ఉంటుందని మఖ్తల్ పట్టణ మరియు వివిధ గ్రామాల మండలాల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏబీవీపీ నాయకులు వినయ్ అన్నారు. వారు మాట్లాడుతూ ఇంటర్ పూర్తి చేసుకున్న విద్యార్థులు ఉన్నత విద్యా కోసం దోస్త్ సైట్ ద్వారా పాలమూరు యూనివర్సిటీ అనుబంధంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల మఖ్తల్ కోడ్ 3111 ను ఎంపిక చేసుకొని కావాల్సిన కోర్సుకు అప్లై చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు ఆంగ్ల మాధ్యమం కూడా ఉంది అందరు ఉపయోగించుకోవాలని ఈ డిగ్రీ కళాశాల కోసం ఎన్నో ఏళు గా సుదీర్ఘ పోరాటం చేసిన తరువాత వచ్చిన ఈ సువర్ణావకాశాన్ని ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎబివిపి విద్యార్థి నాయకులు నవీన్, సందీప్, నాని, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకై ప్రతి ఒక్కరు అమ్మ పేరుతో ఒక మొక్కను నాటండి

- బిజెపి జిల్లా అధ్యక్షులు డి. నారాయణ




వనపర్తి ప్రతినిధి, జూన్ 24 (ప్రజా జ్యోతి): భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు డా. శిల్పారెడ్డి పిలుపుమేరకు వనపర్తి జిల్లా కేంద్రంలోని కమాన్ చౌరస్తాలో మంగళవారం మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు అశ్విని రాధా ఆధ్వర్యంలో అమ్మ పేరుతో ఒక మొక్క అనే కార్యక్రమం నిర్వహించి మొక్కలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా మహిళా మోర్చా ఆధ్వర్యంలో అమ్మ పేరుతో ఒక మొక్క పంపిణీ చేస్తూ మొక్కలు నాటే కార్యక్రమం మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు అశ్విని రాధా ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా 550 మొక్కలను కమాన్ చౌరస్తాలో మహిళలను ఆహ్వానించి మొక్కలను పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. మొక్కలు తీసుకున్న ప్రతి ఒక్క మహిళ కూడా తమ ఇంటి ముందు వారి అమ్మ ప్రేమకు గుర్తుగా మొక్కలు నాటి ఆ మొక్క పెరిగి పెద్దదయ్యే వరకు మన ఇంట్లో చిన్న పిల్లలను సంరక్షించిన మాదిరిగానే సంరక్షించి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు డి. నారాయణ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ఆర్.లోకనాథ్ రెడ్డి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు పి. అలివేలమ్మ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు అశ్విని రాధ కార్యక్రమ జిల్లా కన్వీనర్ జిల్లా ఉపాధ్యక్షులు బందారు కుమారస్వామి ఉపాధ్యక్షులు సుమిత్రమ్మ రామన్న గారి వెంకటేశ్వర్ రెడ్డి వారణాసి కల్పన గజరాజుల తిరుమలేష్ కాటమొని కృష్ణ గౌడ్, కో కన్వీనర్ కొమ్ము శ్రీనివాసులు, రాజశేఖర్ గౌడ్, మండ్ల రాఘవేందర్ ఎద్దుల రాజు రాయన్న విజయ్ గోవిందు బిస్తి శివ కూన శ్రీకాంత్ యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలను భాగస్వామ్యం చేస్తూ వన మహోత్సవం కార్యక్రమం విజయవంతం చేయాలి

రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కె రామ కృష్ణా రావు

- నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు వేగవంతం చేయాలి
- పెండింగ్ డబుల్ బెడ్ రూం ఇండ్లను లబ్ధిదారుల ద్వారా పూర్తి చేయాలి
- రైతులకు సమృద్ధిగా ఎరువుల సరఫరాకు పకడ్బందీ చర్యలు
- లక్షా 25 వేల ఎకరాల ఆయిల్ పామ్ పంట సాగు విస్తీర్ణ లక్ష్యంగా చర్యలు
- ఆగస్టు 15 నాటికి భూ భారతి రెవెన్యూ సదస్సుల క్రింద వచ్చిన దరఖాస్తుల పరిష్కారం
- ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీఎస్



**మహబూబ్ నగర్ జూన్ 24 ( ప్రజా జ్యోతి ప్రతినిధి )** ప్రజలను భాగస్వామ్యం చేస్తూ వన మహోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కె. రామ కృష్ణా రావు అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుంచి సి.ఎస్ కె.రామ కృష్ణా రావు ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఆన్ లైన్ నుంచి అటవీ పర్యావరణ శాఖ మంత్రి వర్యులు కొండా సురేఖ హాజరయ్యారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు.దవన మహోత్సవం కార్యక్రమం, ఇందిరమ్మ ఇండ్ల, ఎరువుల లభ్యత, ఆయిల్ పామ్ పంట విస్తరణ, సీజనల్ వ్యాధుల నియంత్రణకు చర్యలు, భూ భారతి దరఖాస్తుల పరిష్కారం వంటి పలు అంశాల పై సీఎస్ సుదీర్ఘంగా చర్చించి పలు సూచనలు చేశారు. రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కె. రామ కృష్ణా రావు మాట్లాడుతూ, 2 లక్షల 30 వేల కు పైగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేశామని, లక్షకు పైగా ఇండ్ల నిర్మాణ పనులు గ్రౌండ్ అయ్యాయని అన్నారు. పెద్ద వర్షాలు కురవడానికి ముందే మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్, బేస్మెంట్ స్థాయి వరకు నిర్మాణం జరిగేలా చూడాలని సీఎస్ సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం ఉచితంగా ఇసుక సరఫరా చేస్తూ సీనరేజ్ చార్జీలను ప్రభుత్వం రద్దు చేసిందని అన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పెండింగ్ పనులు లబ్ధిదారులు పూర్తి చేసుకునేలా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని అన్నారు. ప్రస్తుతం ఎంత మేరకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం జరిగిందో ఎంబీ రికార్డులను నమోదు చేసి లబ్ధిదారులకు ఇండ్లను కేటాయించాలని, ప్రభుత్వం మిగిలిన పనులు పూర్తి చేసేందుకు అవసరమైన నిధులు లబ్ధిదారుల ఖాతాలో జమ చేస్తుందని అన్నారు. పిఎం ఆవాస్ యోజన అర్బన్ 2.0 క్రింద మనకు లక్షా 13 వేల ఇండ్లను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిందని, ప్రతి పట్టణం నుంచి కనీసం 500 మంది నిరు పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు పరిశీలించాలని, మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని సీఎస్ కలెక్టర్ లకు సూచించారు. ప్రతి జిల్లా ప్రత్యేకమైన ప్రణాళికను సిద్ధం చేసుకుని వన మహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించాలని, నాటిన మొక్కల వివరాలను ఎప్పటికప్పుడు జూలై వరకు అవసరమైన స్టాక్ ప్రస్తుతం అందుబాటులో ఉందని, సెప్టెంబర్ నాటికి అవసరమైన ఎరువుల స్టాక్ ప్రొక్యూర్ చేస్తున్నామని అన్నారు. ఎరువుల స్టాక్ ను ప్రత్యేక అధికారులను నియమించి ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అన్నారు. రిటైల్ విక్రయాలను డిజిటలైజ్ తీసుకోవాలని అన్నారు. లక్షా 25 వేల ఎకరాలలో ఆయిల్ పామ్ పంట సాగు ప్రస్తుత సంవత్సరం విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు. రైతులకు లాభసాటి పంట ఆయిల్ పామ్ పట్ల అవగాహన కల్పిస్తూ పంట విస్తరణకు చర్యలు తీసుకోవాలని అన్నారు. భూ భారతి కరెక్షన్స్ వంటి వివిధ సమస్యల పై దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఆగస్టు 15 నాటికి ఈ దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సీఎస్ ఆదేశించారు. డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా వంటి సీజనల్ వ్యాధులను నియంత్రించేందుకు జిల్లాల్లో పటిష్ట చర్యలు తీసుకోవాలని, కలెక్టర్ లు ప్రత్యేక శ్రద్ధ వహించి సీజనల్ వ్యాధుల నియంత్రణ పై అవగాహన కల్పన, పర్యవేక్షణ వంటి పలు కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. టీబీ ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో వల్నరబుల్ ప్రాంతాల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి లక్షణాలు గల ప్రతి ఒక్కరికి పరీక్షలు నిర్వహించి వ్యాధి నిర్ధారణ జరిగిన వారికి అవసరమైన చికిత్స అందించాలని అన్నారు. ఆన్ లైన్ నుంచి వీసి లో పాల్గొన్న అటవీ, పర్యావరణ శాఖ మంత్రి వర్యులు కొండా సురేఖ మాట్లాడుతూ, ప్రజలను భాగస్వామ్యం చేస్తూ వన మహోత్సవం కార్యక్రమం నిర్వహించాలని అన్నారు. జిల్లాలో మంత్రులు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గోన్నాలని అన్నారు. గతం కంటే మెరుగ్గా ప్రజల్లో వన మహోత్సవం కార్యక్రమం తీసుకుని వెళ్ళాలని, ప్రతి రోజూ ఒక్కో శాఖ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం పరిధిలో ఎత్తైన మొక్కలు నాటి వాటి రక్షణకు చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. అటవీ ప్రాంతంలో కోతులకు అవసరమైన పండ్ల మొక్కలను పెద్ద ఎత్తున బ్లాక్ ప్లాంటేషన్ పెంచాలని అన్నారు. జిల్లాలకు కేటాయించిన వన మహోత్సవం లక్ష్యాలను కలెక్టర్ల ఆధ్వర్యంలో ప్రత్యేక శ్రద్ధ వహించి పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూ జిల్లాలో భూ భారతి రెవెన్యూ సదస్సుల ద్వారా 10203 దరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు. ఇందులో 3276 దరఖాస్తులు ఆన్ లైన్ చేయడం జరిగిందని తెలిపారు. భూ భారతి రెవెన్యూ సదస్సులు ద్వారా భూ సమస్యల దరఖాస్తులు ఆగస్టు 15 లోగా పరిష్కారం పట్ల అప్రమత్తంగా ఉంటూ ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. గత సంవత్సరం 28 కేసులు రిపోర్ట్ కాగా ఈ సంవత్సరం 49 డెంగ్యూ కేసులు రిపోర్ట్ అయినట్లు తెలిపారు.హై రిస్క్ ఏరియా లలో ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు 100 రోజుల వారీగా కార్యాచరణ రూపొందించినట్లు, మున్సిపాలిటీ లు,పంచాయతీ లలో పారిశుధ్య చర్యలు చేపట్టినట్లు తెలిపారు. మున్సిపాలిటీ, పంచాయతీ,వైద్య శాఖలు సమన్వయంతో సీజనల్ వ్యాధులు నియంత్రణకు ముందు జాగ్రత్త గా ఓపెన్ ప్లాట్ లలో చెత్త తొలగించడం, డ్రైన్ లు క్లీన్ చేయడం, నీరు నిల్వ లేకుండా తగు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. క్షయ వ్యాధి నివారణ 100 రోజుల కార్యక్రమం 2024 డిసెంబర్ 7 నుంచి 2025 మార్చి 24 వరకు (మొదటి దశ) పైలెట్ జిల్లాలలో బాగంగా జిల్లాలో 65788 మంది టి.బి.సోకే అవకాశం ఉన్న రోగులను స్క్రీనింగ్ చేసినట్లు తెలిపారు. వీరిలో 10549 మందికి క్షయ నిర్ధారణ తెమడ పరీక్షలు,4183 మందికి హ్యాండ్ హెల్డ్ పోర్టబుల్ ఎక్స్ రే యంత్రం ద్వారా చాతీ పరీక్షలు నిర్వహించి చికిత్స అందించినట్లు తెలిపారు. టి.బి ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా రెండవ దశలో జూన్ 2 నుంచి ప్రారంభించి 1,93,108 లక్ష్యంగా స్క్రీనింగ్ చేయాలని నిర్ణయించగా 13658 టి.బి.సోకే అవకాశం ఉన్న వారిని స్క్రీనింగ్ చేసి 11609 మందికి తేమడ పరీక్షలు,3415 మందికి ఎక్స్ రే పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఇందులో 568 కి టి.బి నిర్ధారణ చేసి 561 మందికి నిక్షయ్ పోషన్ కిట్ లు అంద చేసినట్లు తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు,జిల్లా వ్యవసాయ అధికారి బి.వెంకటేష్, డి.ఆర్.డి.ఓ నర్సింహులు, జిల్లా ఉద్యాన శాఖ అధికారి వేణుగోపాల్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా .కె.కృష్ణ, జిల్లా క్షయ నియంత్రణ అధికారి డా.మల్లికార్జున్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రభుత్వ నాల్గవ తరగతి ఉద్యోగుల గృహ నిర్మాణ సహకార సంఘం

లిమిటెడ్ అధ్యక్షుడిగా ఏ నరేందర్ ఏకగ్రీవ ఎన్నిక



**మహబూబ్ నగర్ జూన్ 24 ( ప్రజా జ్యోతి ప్రతినిధి )** జిల్లా ప్రభుత్వ నాల్గవ తరగతి ఉద్యోగుల గృహ నిర్మాణ సహకార సంఘం లిమిటెడ్ అధ్యక్షుడిగా ఏ నరేందర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అధ్యక్షుడితో పాటు కార్యవర్గ సభ్యులకు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మంగళ వారం ఎన్నిక ధ్రువీకరణ పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షునితోపాటు కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి

:కోస్గి సీఐ సైదులు.



**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి జూన్24** :నారాయణపేట జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు విద్యార్థులు యువకులు డ్రగ్స్,గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి కోస్గి సైదులు తెలిపారు.తెలంగాణ రాష్ట్రాన్ని మత్తు పదార్థాల రహిత రాష్ట్రంగా మార్చడమే లక్ష్యంగా అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకొని గంజాయి డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు యువత, విద్యార్థులు దూరంగా ఉండాలని కోస్గి లోని బాహార్ పేట్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కోస్గి సైదులు, ఎస్సై బాలరాజు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా కోస్గి సీఐ సైదులు మాట్లాడుతూ... మాదకద్రవ్యాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని చెడు అలవాట్లకు దూరంగా ఉండి బంగారు భవిష్యత్తు వైపు ముందుకు సాగాలన్నారు. యువత మాదకద్రవ్యాలకు అలవాటు పడడం వ్యసనంగా మారుతుందని, నేర ప్రవృత్తి వైపు దారితీస్తుందన్న విషయం గమనించాలని పేర్కొన్నారు. తద్వారా కుటుంబ సభ్యుల సత్సంబంధాలుకు దూరమవుతారని అన్నారు. చెడు అలవాట్లకు బానిసై, యువత చెడిపోవద్దని ఆయన సూచించారు. మాదక ద్రవ్యాలకు బానిస కాకుండా దాని నుండి ఆదిలోనే తుంచి వేయాలని కోరారు. ఎవరైనా నిషేధిత మాదక ద్రవ్యాల యొక్క సమాచారాని తెలియజేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచి అట్టి వ్యక్తులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. డ్రగ్స్ సమాచారం తెలిస్తే సెల్ నెం.టిజి ఎ ఎన్ జీ టోల్ ఫ్రీ నెంబర్ 1908 లేదా 8712671111 కి సమాచారం ఇవ్వాలని తెలిపారు. డ్రగ్స్, గంజాయి, కొకేన్ లాంటి మత్తు పదార్థాలు విక్రయించిన వారికి కఠిన శిక్షలు తప్పవు అని సిఐ తెలిపారు.ఈ కార్యక్రమంలో కోస్గి ఎస్ఐ బాలరాజు,పోలీసు సిబంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సులో వనపర్తి జిల్లాలో 8059 దరఖాస్తులు

క్షయ వ్యాధిని పారద్రోలేందుకు కట్టుదిట్టమైన చర్యలు

వనమహోత్సవంలో 21 లక్షల మొక్కలు నాటేందుకు ప్రణాళిక సిద్ధం

జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి ప్రతినిధి, జూన్ 24 (ప్రజా జ్యోతి):** భూ భారతి చట్టం అమలులో భాగంగ వనపర్తి జిల్లాలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో జిల్లా వ్యాప్తంగా 8059 దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని వాటిలో ఇప్పటికే ఆరు వేలకు పైగా దరఖాస్తులను ఆన్లైన్ లో నమోదు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. మంగళవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి వన మహోత్సవం, ఇందిరమ్మ ఇళ్లు, ఎరువుల నిల్వలు, ఆయిల్ పామ్ సాగు, భూ భారతి, సీజనల్ వ్యాధుల నిర్మూలన పై సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న కలెక్టర్ వివరిస్తూ రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను ఆన్లైన్ లో నమోదు చేయడమే కాకుండా నోటీస్ లు జారీ చేసి దరఖాస్తులు పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అదే విధంగా జిల్లాలో క్షయ వ్యాధి నిర్మూలనకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే సమస్యాత్మక ప్రజలను గుర్తించి వారికి తేమడ పరీక్షలు నిర్వహించడం, మొబైల్ ఎక్సరే మిషన్ కొని ఎక్సరే లు చేయడం జరుగుతుందన్నారు. ఇప్పటి వరకు గుర్తించిన 567 మంది క్షయ వ్యాధి గ్రస్తులకు క్రమం తప్పకుండా వైద్యం, మందులు ఇవ్వడమే కాకుండా వారికి అంత్యోదయ కార్డులు ఇప్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఆర్.బి.ఎస్. కె ద్వారా పాఠశాలల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు, వర్కర్లకు వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. టి.పి.టి పరీక్షలు సైతం చేయిస్తున్నట్లు తెలియజేశారు. వన మహోత్సవంలో భాగంగా ఈ సంవత్సరము



వనపర్తి జిల్లాలో 21 లక్షల మొక్కలు నాటేందుకు లక్ష్యంగా పెట్టుకోవడం జరిగిందని, అందుకు అవసరమైన కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకోవడం జరిగిందన్నారు. సైట్ గుర్తింపు, గుంతలు తవ్వించే కార్యక్రమం నడుస్తున్నట్లు తెలియజేశారు. జిల్లాలో ఆయిల్ పామ్ సాగు పెంచేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా చేపడుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలను జిల్లాలలో విజయవంతం చేసేందుకు జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి పెట్టాలని, తరచుగా అధికారులతో సమీక్షలు నిర్వహిస్తూ కార్యక్రమాలు విజయవంతం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జ్ యాదయ్య ఆర్డీవో సుబ్రహ్మణ్యం, జిల్లా వ్యవసాయ అధికారి గోవిందా నాయక్, ఉమాదేవి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# రైతు భరోసా డబ్బులను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

లాభసాటి పంటలు సాగు చేయాలి

జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి ప్రతినిధి, జూన్ 24 (ప్రజా జ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం రైతులకు వ్యవసాయ పెట్టుబడిగా వేడిన రైతు భరోసా డబ్బులను సద్వినియోగం చేసుకొని లాభసాటి పంటలు సాగు చేయాల్సిందిగా జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జూన్ 16 నాడు ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయం నుండి రైతు నేస్తం కార్యక్రమం సందర్భంగా ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రంలోని రైతులందరికీ రూ. 9 వేల కోట్లు తొమ్మిది రోజుల్లో రైతుల ఖాతాల్లో జమ చేసిన సందర్భంగా మంగళవారం సచివాలయం రాజీవ్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన రైతు సంబరాల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్రంలోని 1600 రైతు వేదికల్లో వీడియో కాన్ఫర్స్ ద్వారా రైతులు హాజరై వీక్షించగా వనపర్తి జిల్లాలోని 43 రైతు రైతు కేంద్రాల్లో రైతులు పాల్గొని సంబరాలు చేసుకున్నారు. ఇందులో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు, మదనపూర్ మార్కెట్ కమిటి చైర్మన్ ప్రశాంత్, రైతులు పెద్దమొత్తంలో కొత్తకోట మండలంలోని అమడబాకుల గ్రామ రైతు వేదికలో పాల్గొన్నారు. రాష్ట్ర ముఖ్య మంత్రి ఎ. రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వనపర్తి జిల్లాలోనీ 196683 రైతుల ఖాతాల్లో రైతు భరోసా డబ్బులు జమ చేయడం జరిగిందని, సాంకేతిక కారణాల వల్ల లేదా మరే ఇతర కారణాల వల్ల డబ్బులు రాని వారు వ్యవసాయ అధికారులను



సంప్రదించాలని సూచించారు. ప్రభుత్వం పెట్టుబడి సాయం కింద ఇచ్చిన డబ్బులను సద్వినియోగం చేసుకొని నాణ్యమైన విత్తనాలు, ఎరువులు కొనుక్కొని లాభసాటి వ్యవసాయం చేసుకోవాలని సూచించారు. రైతులు వరి పంట మాత్రమే కాకుండా పామాయిల్ సాగు, చిరు ధాన్యాలు, కూరగాయల సాగు వంటి పంటలను సాగు చేసి లాభాలు ఆర్జించాలని తెలిపారు. వడ్లు వేస్తే మాత్రం సన్న రకం వడ్లు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ నాయక్, ఉద్యాన శాఖ అధికారి విజయ భాస్కర్ కొత్తకోట తహసిల్దార్ వెంకటేశ్వర్లు మదనాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రశాంత్, ఎ .ఓ జాస్మిన్ , టెక్నికల్ ఏవో మాధురి, కాంగ్రెస్ పార్టీ నాయకుడు కృష్ణారెడ్డి, రైతులు పాల్గొన్నారు.

# బ్యాంకు ఖాతాదారులకు ప్రతి ఒక్కరికి బీమా చేయించే విధంగా చర్యలు తీసుకోవాలి

– బ్యాంకర్లను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి ప్రతినిధి, జూన్ 24 (ప్రజా జ్యోతి):** 2025– 26 ఆర్థిక సంవత్సరానికి వనపర్తి జిల్లాలో రూ. 5290.33 కోట్ల వార్షిక రుణ ప్రణాళికను జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ప్రకటించారు. మంగళవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా స్థాయి బ్యాంకర్ల సంప్రదింపుల సమన్వయ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో రూ. 5290.33 కోట్ల వార్షిక రుణ ప్రణాళికను ప్రకట్టించారు. ఇది గత సంవత్సరం కంటే 928.67 కోట్లు అధికం. ఇందులో అత్యధికంగా రూ. 3982.31 కోట్లు వ్యవసాయ రంగానికి కేటాయించినట్లు తెలియజేశారు. యం.ఎస్.యం. ఈ కింద రూ.429.50 కోట్లు ప్రయారిటీ సెక్టార్ కింద విద్య, గృహ నిర్మాణానికి రూ. 193.77 కోట్ల వార్షిక రుణ ప్రణాళిక ప్రకటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అతి తక్కువ డబ్బులతో అత్యధికంగా లబ్ధిచేకూరే ప్రధానమంత్రి జీవన్ జ్యోతి భీమా యోజన, ప్రధానమంత్రి సురక్ష యోజన బీమాను జిల్లాలోని బ్యాంక్ ఖాతాలు ఉన్న ప్రతి ఒక్కరికి చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి బ్యాంకర్లను ఆదేశించారు. బ్యాంకర్లు సాధించిన లక్ష్యాల సమీక్ష సందర్భంగా జిల్లాలో ఆయా బ్యాంకులు చేసిన పి.యం జె జె బి వై, పి.యం.ఎస్.బి. వై బీమా పాలసీల పై కలెక్టర్ మాట్లాడుతూ ప్రధానమంత్రి సురక్ష యోజన భీమా చేయించడానికి చెల్లించాల్సిన డబ్బులు సంవత్సరానికి కేవలం 20 రూపాయాలు మాత్రమే అని అదే ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి కి అయితే కేవలం 436 రూపాయలు కట్టడం వల్ల ప్రమాద వశాత్తూ ఏమైనా జరిగితే ఒక్కో భీమా పాలసీ నుండి 2 లక్షల రూపాయలు చొప్పున వస్తాయన్నారు. కానీ బ్యాంకర్లు నిర్లక్ష్యం వల్ల ఖాతాదారులకు భీమా చేయించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఖాతాదారులకు బ్యాంకర్లు అవగాహన కల్పించాలని, సంవత్సరానికి 20 రూపాయలు, 436 పెద్ద విషయం కాదన్నారు. జిల్లాలో 381786 ఖాతా దారులు ఉంటే పి.యం.జె జె బి వై కింద భీమా చేయించిన వారు కేవలం 78,607 మాత్రమే ఉన్నారని అందులోనూ రెన్యువల్ చేయించుకున్న వారు 62913 ఖాతాదారు లు అని తెలిపారు. అదే పి.యం.ఎస్.బి.వై లో 199,995 మంది భీమా చేయించుకున్నారు. వచ్చే సమావేశం వరకు భీమా చేసిన వారి సంఖ్య గణనీయంగా పెరగాలని లేకుంటే చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. అదేవిధంగా ఎస్సీ కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధికి చేసుకున్న దరఖాస్తులను త్వరగా పరిష్కరించి రుణాలు మంజూరు చేయాలని బ్యాంకర్లను ఆదేశించారు. వ్యవసాయ రంగానికి రైతులకు రుణాలు ఉదారంగా ఇవ్వాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య, డిప్యూటీ రీజినల్ అధికారి మురళి కృష్ణ, చీఫ్ మేనేజర్ లోకేష్, లీడ్ బ్యాంక్ మేనేజర్ శివకుమార్, డి.ఆర్డీఓ పి.డి ఉమాదేవి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయాన్ని పండగ చేసి రైతును రాజును చేస్తాం: సిఎం రేవంత్ రెడ్డి





మహబూబ్ నగర్ జూన్ 24 ( ప్రజా జ్యోతి ప్రతినిధి ) వ్యవసాయాన్ని పండగ చేసి రైతును రాజును చేయడమే తమ లక్ష్యమని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. చెప్పిన మాట ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా కింద 9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలను 70 లక్షల మంది రైతుల ఖాతాలలో జమ చేసిన సందర్భంగా మంగళవారం హైదరాబాదులోని సెక్రటేరియట్ వద్ద నిర్వహించిన రైతు విజయోత్సవ సంబరాలు లో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్రంలోని అన్ని రైతు వేదికల లో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతుల ప్రయోజనార్థం ప్రత్యక్ష ప్రసారం చేయగా మహబూబ్ నగర్ జిల్లా భూత్పూర్ మండలంమద్దిగట్ల రైతు వేదిక లో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, దేవరకద్ర శాసన సభ్యులు జి.మధు సూధన్ రెడ్డి, హాజరయ్యారు. ముఖ్యమంత్రి తన ప్రసంగంలో గత ప్రభుత్వం ఎగ్గొట్టిన 7,625 కోట్ల రైతు బంధు నిధులను తాము అధికారంలోకి వచ్చిన తరువాత చెల్లించామన్నారు. చెప్పిన విధంగానే మొదటి సంవత్సరంలోనే 21 వేల కోట్ల రూపాయలు రెండు లక్షల లోపు రుణాలను మాఫీ చేసి 2024 ఆగస్టు 15న రైతులను రుణ విముక్తులను చేసామని గుర్తు చేశారు. గత ప్రభుత్వం వరి వేస్తే ఉరి వేసుకున్నట్లు అని వరిని కోనం అని తేగేసి చెప్పారని, అయితే తాము అధికారంలోకి వచ్చిన వెంటనే వరిని కొంటామని చెప్పడమే కాకుండా, సన్నధాన్యానికి 500 రూపాయలు బోనస్ ఇచ్చామని తెలిపారు. ఇప్పుడు తెలంగాణ రాష్ట్రం వరి పండించడంలో దేశంలోనే మొదటి స్థానంలో ఉందని, రెండు కోట్ల 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండించామని, ధాన్యం అమ్మిన రైతులకు 48 గంటల లోనే డబ్బులు చెల్లించామని చెప్పారు. గత ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని క్యాన్సర్ పేషెంట్ లా అప్పగిస్తే అలాంటి పరిస్థితి నుండి రాష్ట్రాన్ని సంక్షేమం దిశగా తీసుకెళ్తున్నామని, గత ప్రభుత్వం రైతుల పేరుపై అప్పు చేయడమేకాక, భూములను అమ్మడం, లక్ష కోట్ల రూపాయలను కాళేశ్వరంపై ఖర్చు చేసి గత ముఖ్యమంత్రి కేసీఆర్, కె టి ఆర్ లు ఆగర్భ శ్రీమంతులు కాగా ప్రజలు దరిద్రులు అయ్యారని అన్నారు. గత ప్రభుత్వం ఉద్యోగాల కోసం ఎలాంటి నోటిఫికేషన్ ఇవ్వలేదని, తాము అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలో నే 60 వేల ఉద్యోగాలు ఇచ్చామని, రైతులకు గిట్టుబాటు ధర, బోనస్, సోలార్ పంప్ సెట్లు, మద్దతు ధర ఇచ్చిన ఘనత తమదేనని, ఒక ఖర్చు చేసిన ప్రజా ప్రభుత్వం తమదని తెలిపారు. రైతులను రాజును చేయాలని, వ్యవసాయాన్ని పండగ చేయాలన్న లక్ష్యంతోనే తాము పని చేస్తున్నామన్నారు. మహిళా సంక్షేమం లో భాగంగా ఉచిత ఆర్టీసీ ప్రయాణం, మహిళలతో సోలార్ యూనిట్లు ఏర్పాటు, పారిశ్రామికంగా వారిని పారిశ్రామికవేత్తలను చేయాలన్న లక్ష్యంతో హైదరాబాదులోని మెట్రో, ఇన్ఫోసిస్ పక్కన 150 ఎకరాలు స్థలం వారికి ఇచ్చామని, వారు తయారు చేసిన ఉత్పత్తులను ఇక్కడ అమ్ముకోవచ్చని తెలిపారు. 1000 కోట్ల రూపాయలతో బస్సులను కొనుగోలు చేసి ఆర్టీసీ అద్దెకు ఇచ్చే విధంగా మహిళా సంఘాలకు ఇచ్చామని, అమ్మ ఆదర్శ పాఠశాల పనులను, విద్యార్థుల యూనిఫామ్ కుట్టే ఏర్పాటు చేశామని, స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా పాఠశాల విద్యార్థులకు ఆహార వస్తువుల సరఫరా చేసే అవకాశాన్ని ఇచ్చామని తెలిపారు. గత ప్రభుత్వం ఇరిగేషన్ ప్రాజెక్టులు ఏ ప్రాజెక్టు చేపట్టలేదని, గోదావరి జలాలలో తెలంగాణకు అన్యాయం చేసింది ఎవరో చర్చ పెడదామని, ఒక రోజు గోదావరి, మరో రోజు కృష్ణా అసెంబ్లీలో చర్చకు రమ్మని సవాలు విసిరారు. అలాగే బనకచర్ల పై చర్చకు రావాలని, ఇందుకు ప్రజా ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. వ్యవసాయం దండగ కాదు పండగ చేస్తామని పునరుద్ఘాటించారు. రాబోయే రోజుల్లో రాజీవ్ యువ వికాసమే మన లక్ష్యం కావాలని పిలుపునిచ్చారు . రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ తొమ్మిది రోజుల్లో 70 లక్షల మంది రైతులకు తొమ్మిది వేల కోట్ల రూపాయల నిధులు రైతుల ఖాతాల్లో జమ చేసిన రాష్ట్రం ఏ రాష్ట్రం లేదన్నారు . తమ ప్రభుత్వ హయాంలోనే బహుళార్థసాధక ప్రాజెక్టు కట్టించామని, ఉచిత విద్యుత్ ఇచ్చామని, మద్దతు ధర కల్పించామని, రైతులకు వ్యవసాయ కూలీలకు మేలు చేసేవిధంగా రైతుల రుణమాఫీ కింద 21 వేల కోట్లు ఇచ్చామని, వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద 12 వేల రూపాయలు సంవత్సరానికి ఇస్తున్నామని, గత ప్రభుత్వం అన్ని పథకాలను ఆపేసిందని తాము అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని చేపట్టామన్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ దేశ చరిత్రలోనే ఏ ప్రభుత్వం ఇంత సాహసోపేత కార్యక్రమం చేయలేదని, తొమ్మిది రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో జమ చేశామని, రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి చేస్తున్న అభివృద్ధిని ఇతర రాష్ట్రాల పాలకులు పరిశీలనకు మన రాష్ట్రానికి వస్తున్నారని చెప్పారు. వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రావు మాట్లాడగా ,మద్దిగట్ల రైతు వేదిక నుండి జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా ఉద్యాన శాఖ అధికారి వేణుగోపాల్, మండల వ్యవసాయ అధికారి మురళీధర్,,తదితరులు హాజరయ్యారు.

## స్వదేశానికి పెద్ద ఎత్తున ఇండియన్స్

న్యూఢిల్లీ : ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య టెన్షన్లు తగ్గలేదు. 11 రోజులుగా జరుగుతున్న యుద్ధంతో అక్కడి జనజీవనం భయానకంగా మారింది. జెరుసలెం లాంటి కొన్ని నగరాల్లైతే ఏ క్షణం ఏం జరుగుతుందోనని బిక్కుబిక్కుమంటూ బతుకుతున్నారు . ఇటు.. యుద్ధభూమి నుంచి భారత పౌరులను స్వదేశానికి తరలించే ఆపరేషన్ సింధు కొనసాగుతోంది. ఐదు రోజుల్లో ఇరాన్ నుంచి ఎనిమిది విమానాల్లో 1700 మందికి పైగా భారతీయులు స్వదేశానికి చేరుకున్నారు. 162 మంది భారతీయులు ఇజ్రాయెల్ నుంచి జోర్డాన్ సరిహద్దు దాటి వచ్చారు. టెల్అవీవ్‌లోని భారత రాయబార కార్యాలయంనుంచి బస్సుల్లో భారతీయులను జోర్డాన్‌కి తరలిస్తున్నారు. అక్కడి నుంచి ప్రత్యేక విమానాల్లో స్వదేశానికి తీసుకొస్తున్నారు.అటు.. ఇరాన్ నుంచి ఇజ్రాయిల్ నుంచి సొంత రాష్ట్రాలకు వస్తున్నారు తెలుగువారు. ఇప్పటి వరకు ఇరాన్ నుంచి నలుగురు, ఇజ్రాయెల్ నుంచి ఇద్దరు విద్యార్థులు తిరిగివచ్చారు. ఢిల్లీ నుంచి నేరుగా హైదరాబాద్ చేరుకున్న విద్యార్థులకు తోడుగా నిలబడి అన్ని సౌకర్యాలూ కల్పిస్తున్నారు తెలంగాణ భవన్ అధికారులు. సోమవారం సాయంత్రం నాలుగున్నరకు 291 మందితో ఒక విమానం, రాత్రి పదకొండున్నరకు 165 మందితో ఒక విమానం ఢిల్లీకి చేరుకున్నాయి. ఇందులో వచ్చే మొత్తం 18 మంది తెలుగు విద్యార్థులను స్వస్థలాలకు పంపేందుకు ఢిల్లీలోని ఏపీ భవన్ ఏర్పాట్లు చేసింది. ఇదిలా ఉంటే బిహార్ శివాన్ జిల్లాకు ఓ కుర్రాడు ఇరాన్‌లో మిస్సయ్యాడు. ఇంజనీరింగ్ చదువుకున్న పాతికేళ్ల సిరాజ్ అలీ అన్సారీ ఒక పెట్రోలియం కంపెనీలో క్వాలిటీ కంట్రోల్ ఇంజనీర్‌గా చేరాడు. జూన్ 9న సౌదీ అరేబియా నుంచి ఇరాన్ చేరుకున్నాడు.

## ఉరివేసుకుని వ్యక్తి ఆత్మహత్య



నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజా జ్యోతి జూన్ 24:కొత్తపల్లి మండలం దుప్పటిగాట్టు గ్రామానికి చెందిన వేపూరు గోపాల్ వయసు 42 సంవత్సరాలు దాదాపు ఒక సంవత్సరం నుండి కడుపునొప్పితో బాధపడుతూ ఆ నొప్పిని భరించలేక మంగళవారం రోజు తెల్లవారుజామున 6 గంటలకు పొలం దగ్గర మామిడి చెట్టుకు చీరతో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.మృతుని యొక్క భార్య వేపూరు సత్యమ్మ యొక్క పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని మద్దూర్ ఎస్సై విజయ్ కుమార్ తెలిపారు.మృతునికి ఒక కొడుకు ఒక కూతురు కలరు.

## తీర్థ యాత్రలకు వెళ్ళే వారికోసం రైల్వే శాఖ ప్రత్యేక రైళ్ల ఏర్పాటు

మహబూబ్ నగర్ జూన్ 24 ( ప్రజా జ్యోతి ప్రతినిధి ) తీర్థ యాత్రలకు వెళ్ళే వారికోసం రైల్వే శాఖ ప్రత్యేక రైళ్లను అందుబాటులోకి తీసుకొచ్చింది. తెలుగు రాష్ట్రాల ప్రజల కోసం జూలై 05 వ తేదీ నుండి జూలై 13 వ తేదీ వరకు ప్రత్యేక రైళ్లను హైదరాబాద్ నుండి ప్రారంభిస్తున్నట్లు ఐ అర్ సిటిసి టూరిజం జాయింట్ జనరల్ మేనేజర్ డీఎస్ జిపి కిషోర్ ఒక ప్రకటనలో తెలిపారు. యాత్రకి సంబందించిన వివరాలు వెల్లడించారు. ప్యాకేజీ వివరాలు : (ఐదు జ్యోతిర్లింగ యాత్ర ఎస్ సి జెడ్ బీ జీ 43): ఉజ్జయిని (మహాకాళేశ్వర్ ఓంకారేశ్వర్) త్రయంబకేశ్వర్ – భీమశంకర్ ఘృష్ణేశ్వర్). ఈ యాత్రలో మహాకాళేశ్వర్ / ఓంకారేశ్వర్ / త్రయంబకేశ్వర్ / భీంశంకర్ / ఘృష్ణేశ్వర్ / ఎల్లోరా / మోవ్/ నాగ్పూర్ ప్రాంతాలు సందర్శించవచ్చు. ఈ యాత్ర జూలై 05 వ తేదీన ప్రారంభమై 13వ తేదీ వరకు ఉంటుంది. దీనికి ఒక్కొకరికి సాధారణ టికెట్టు ధర 14700, 3 ఏసీ ధర 22900, 2 ఏసీ ధర 29900 ఉంటుంది. ఈ యాత్ర సికింద్రాబాద్ కామారెడ్డి నిజామాబాద్ ధర్మాబాద్ నాందేడ్ ముధ?డ్ మరియు పూర్ణ మీదుగా వెళ్తుంది. సౌకర్యాలు: రైలు, బస్సు, హోటల్, అన్ని భోజనాలు (ఉదయం అల్పాహారం, భోజనం మరియు రాత్రి భోజనం), వాటర్ బాటిల్ మరియు టూర్ ఎస్కార్ట్ సేవలతో సందర్శనా స్థలాలు, (అదనపు ఖర్చు లేదు), ప్రయాణ బీమా, ఇన్సూరెన్స్ అలాగే రైల్వే స్టేషన్ నుండి దేవాలయాలకు ప్రయాణం పూర్తిగ ఉచితం. ప్రతి రైలు లో 718 మంది ప్రయాణికులు ఉంటారు. ప్రతి 70 మందికి ఇద్దరు కోర్డినెటర్లు అందుబాటులో ఉండి అన్ని సావకార్యాలు సమకూరుస్తారు. కోచ్ కి ఒక సెక్యూరిటీ గార్డ్ అలాగే రైలు లో సీసీ కెమెరాలతో కూడిన భద్రత ఉంటుందని తెలియజేశారు. టికెట్ బుక్ చేసుకోవాలి అనుకునే వారు వివరాలకు 749 లకు సంప్రదించాలని మరిన్ని వివరణలకు వెబ్సైట్ ని సంప్రధించాలని తెలిపారు

## ఫోన్ ట్యాపింగ్ గుట్టు విప్పేసారా...

హైదరాబాద్ : తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసు రోజుకో కొత్త మలుపు తిరుగుతోంది. ఈ కేసులో ప్రధాన నిందితులైన మాజీ డీఎస్పీ ప్రణీత్‌రావు, ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావుల వాంగ్మూలాలు దర్యాప్తును మరింత ఆసక్తికరంగా మార్చాయి. తాజాగా విచారణలో ప్రణీత్‌రావు అసలు గుట్టు విప్పారు.ప్రణీత్ రావు ఇచ్చిన వాంగ్మూలం ప్రకారం, 2018 నుంచే తెలంగాణలో రాజకీయ నాయకులు, ప్రముఖులు, వ్యాపారవేత్తలు, జర్నలిస్టుల ఫోన్లను అనధికారికంగా ట్యాప్ చేసినట్లు వెల్లడైంది. నాలుగేళ్ల కాలంలో వేల సంఖ్యలో ఫోన్లు ట్యాప్ చేయబడ్డాయి. ఇది గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన నిఘా కార్యకలాపాల తీవ్రతను సూచిస్తుంది. ఈ విషయం రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది, ఎందుకంటే ఇది గోప్యతా హక్కుల ఉల్లంఘనతో పాటు, రాజకీయ దురుద్దేశాలను సూచిస్తుంది.